Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక







# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆండ్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

మంగళవారం, అక్టోబర్ 28, 2025 | సంపుటి - 20 | సంచిక 44 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

**కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్**



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు కొత్త ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియ జేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు.

తరువాయి 2లో



## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

**అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి**

**ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

న్యూఢిల్లీ : ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరిం పులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు.

తరువాయి 2లో



2

## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

- ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

న్యూఢిల్లీ : డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను

# 12 రాష్ట్రాలో ఎస్ఐఆర్

## ఈసీ కీలక ప్రకటన

**21 ఏళ్ల తర్వాత సమగ్ర ఓటరు జాబితా సవరణ**

**బూత్ స్థాయి నుండి ఓటరు ప్రక్షాళన**

**త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ**

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**






న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు.

2లో



## చిరంజీవి డీప్ ఫేక్ కేసు

**దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు**

**త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం**

**నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి**



## రష్యా చమురు విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి

- ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కోవిధానం
- కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

కౌలాలంపూర్ : రష్యా చమురు విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తప్పుబట్టారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కో దేశం పట్ల ఒక్కో విధంగా వ్యవహరిస్తుండడాన్ని తప్పుబట్టారు. 'సెలక్టివ్'గా నిబంధనలు వర్తింపజేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.

తరువాయి 2లో

## రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

**హరీష్ రావుకు మంత్రి పొన్నం గట్టిగా సమాధానం**

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు.



2

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

- సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్
- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



అమరావతి : మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్

2లో


## వేధింపు మంత్రులను తొలగించండి

**మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు**

- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

కరీంనగర్ : మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించు కోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురి పించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పో యిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీనంగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్.

తరువాయి 2లో



## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

**ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్ : ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

తరువాయి 2లో

## మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

**బిజెపి స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్**

**బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది**

**మేమూ కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**



హైదరాబాద్ : రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు.

తరువాయి 2లో



2

## దిగివస్తున్న బంగారం ధరలు

**రూ. 1140 మేర తగ్గుదల నమోదు**

హైదరాబాద్ : ఊహించినట్టుగానే సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి.

## 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్

ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవ్వుంది. రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

## రష్యా చమురు విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి

నీతులు చెప్పేవారు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటూ ఆసియాన్ సదస్సులో ఆయన వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ట్రంప్ సర్కారు 25 శాతం సుంకం విధిస్తున్న సంగతి తెలిసిందే. చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అదే సమయంలో ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆసియాన్ సదస్సులో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోతో భేటీ అనంతరం జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు సరఫరా గొలుసులు క్షీణిస్తున్నాయని, మరోవైపు ఇంధన మార్కెట్లు కుచించుకుపోతున్నాయని జైశంకర్ అన్నారు. మరోవైపు టెక్నాలజీ, సహజ వనరుల కోసం పోటీ వంటి కఠిన సమయాన్ని ప్రపంచం చూస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితుల కారణంగా ఇంధన వాణిజ్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో కొందరికి మాత్రమే నిబంధనలు వర్తింపజేయడం, ఇతరులకు నీతులు చెప్పేవారు వాటిని పాటించడం లేదంటూ పరోక్షంగా ట్రంప్ సర్కారుకు జైశంకర్ చురకలటించారు. అంతకుముందు మార్క్ రూబియోతో సమావేశమైన ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

## దిగివస్తున్న బంగారం ధరలు

అంతర్జాతీయ మార్కెట్‌లల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో నేడు ట్రేడింగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర గతంతో పోలిస్తే రూ. 1140 మేర తగ్గి రూ. 1,24,480కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1050 మేర తగ్గి రూ.1,14,100 వద్ద తచ్చాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి అంతర్జాతీయ మార్కెట్‌లల్లో కూడా పసిడి ధరలు తిరోగమనంలో పయనిస్తున్నాయి. ఔన్స్ బంగారం (24 క్యారెట్) స్పాట్ ధర రూ.0.7 శాతం మేర క్షీణించి 4,082.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర కూడా 1 శాతం మేర తగ్గి 4,095.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నేటి ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు మరింత తగ్గే ఛాన్సుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అమెరికా, చైనా మధ్య సానుకూల వాతావరణంలో వాణిజ్య చర్చలు జరుగు తుండటంతో సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండికి డిమాండ్ తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. ప్రామాణిక వడ్డీ రేట్ల కోత విషయంలో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయం గురించి మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త నెమ్మదించంతో కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్లల్లో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించే అవకాశం ఉంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంది.



# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారన్ని ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## ఢిల్లీలో రోజురోజుకూ క్షీణిస్తున్న గాలి నాణ్యత

**తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు**

**ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు**

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖిఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

**నిబంధనల ఉల్లఘంనలతో మోసం**

**ఆధారలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు**

హైదరాబాద్,అక్టోబర్27 : బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెళిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొంగనాలు కొడుతున్నారాని ÷ర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణెళిష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ హయాంలో గురుకులాల పురోగతి

**అయిన స్పందించని సర్కార్: కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్ : బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు ఎంతో వృద్ధి సాధించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల స్థాయి దిగజారిందని విమర్శించారు. రెండేండ్లలో 100 మందికిపైగా గురుకుల విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండిపడ్డారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది. దీపావళి సెలవులకు వెళ్లిన శ్రీ వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది. గత శుక్రవారం ఉదయం (ఈ నెల 24) పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తున్నారని, తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నట్టు బదులిచ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థులంతా బయటకు రాగా, శ్రీవర్షిత కనిపించలేదు.

## వేధింపు మంత్రులను తొలగించండి

రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

## రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని.. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తారని బీఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12000 ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలను ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

హైదరాబాద్ : మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టను సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో తెలంగాణ భవిష్యత్

### మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్

### ఇక్కడ గెలుపుతో విజయానికి నాంది అన్న రామ్



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ భవిష్యత్‌తో ముడిపడి ఉందని బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అజెండా మజ్లిస్‌ను పెంచి పోషించడమేనని అన్నారు. డబ్బు కుమ్మరించడంలో రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్‌ను గెలిపించే ప్రయత్నం జరుగుతుంది. చొరబాటు దారులు, రోహింగ్యలు పెత్తనం చలాయిస్తున్నారు. ఈ ఎన్నికను బీజేపీ కార్యకర్తలు సవాల్‌గా తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఒక్క ఏడాదిలో 5 వందల హత్యలు జరిగాయి. పోలీసులకే రక్షణ లేదు. గన్ కల్చర్ పెరిగిపోయింది. శాంతి భద్రతలు క్షీణించిపోయాయి. ఇక బీఆర్ఎస్‌ది గత చరిత్రనే.. మళ్లీ గెలిచేది లేదు. కాంగ్రెస్ మభ్య పెట్టి అధికారంలోకి వచ్చింది. మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన మీద పట్టు కోల్పోయారు. ఐఏఎస్‌లు బలవంతంగా పదవి విరమణ చేసే పరిస్థితి వచ్చింది. బీసీ నినాదం ఎత్తుకుని రాహుల్ గాంధీ అభాసు పాలయ్యారు. మొసలి కన్నీరు కారుస్తున్నారు. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించింది రాహుల్ కుటుంబం. మోడీ ఓటు బ్యాంక్‌ను చీల్చే కుట్ర. బీసీలకు న్యాయం జరుగుతుంది అంటే అది మోడీ ప్రభుత్వంతోనేనని లక్ష్మణ్ అన్నారు.బీహార్‌లో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో గెలువబోతుంది. జంగల్ రాజ్‌గా ఉన్నా బీహార్ ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతుంది. రాహుల్ గాంధీ విదేశీ కుట్ర దారులతో చేతులు కలిపారు. దేశాన్ని మతాల పేరుతో విడగొట్టి ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. ఓటు చోరీ నినాదం కాంగ్రెస్‌కి బూమరంగ్ అయింది. దొంగ ఓట్లను చేర్పించి దొంగే దొంగ అన్నట్టుగా కాంగ్రెస్ అరుస్తుంది. తెలంగాణలో ప్రజలు కాచుకుని చూస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పారదర్శకత, జవాబు దారి పాలన తెలంగాణలో కూడా రావాలని చూస్తున్నారని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో భాజపా విజయానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నాంది కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఉప ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్-భాజపా మధ్యే పోటీ ఉంటుంది. ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి. ఆ పార్టీని ఆపాలంటే భాజపాను గెలిపించాలి. జూబ్లీహిల్స్‌కు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చేసిందేమీ లేదు. భాజపాను గెలిపించాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని రామచందర్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణం చెందారు. దీంతో జూబ్లీహిల్స్‌కు బైపోల్ అనివార్యమైంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఫలితం మాత్రం నవంబర్ 14న విడుదల కానుంది. ఈ ఎన్నికలో కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ నువ్వానేనా? అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ పోటీ పడుతున్నారు.

# కల్తీ మద్యంతో నాకు సంబంధం లేదు

### బాబు, లోకేశ్‌లు కలిసి పన్ని కుట్ర ఇది

### కనకదుర్గమ్మ సన్నిధిలో జోగిరమేశ్ సత్యప్రమాణం

### వారిద్దరూ వచ్చి ప్రమాణం చేయాలని డిమాండ్

విజయవాడ,అక్టోబర్27 : కల్తీ మద్యం కేసులో తన ప్రమేయం లేదని విజయవాడ కననదుర్గమ్మ గుడిలో మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రమాణం చేశారు. ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి గుడికి వచ్చిన ఆయన.. కననదుర్గమ్మ అమ్మవారి ఎదుట సత్యప్రమాణం చేశారు. ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద చేతిలో దివ్వెను వెలిగించుకున్న జోగి రమేశ్.. కల్తీ మద్యం కేసులో తనకే సంబంధం లేదన్నారు. మద్యం కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, తన మనసు బాధ కలిగించారన్నారు. 'జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను' అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని జోగి రమేశ్ డిమాండ్ చేశారు. 'కొండపై కనకదుర్గమ్మ, కొండ కృష్ణమ్మ సాక్షిగా చెప్తున్నా.. నిబద్ధతతో నిజాయితీతో నిండు మనస్సుతో చెప్తున్నా.. కల్తీ మద్యం పేరుతో నా హృదయం గాయపరిచారు, నా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను. అమ్మవారి సాక్షిగా చెప్తున్నా.. నా వ్యక్తిత్వాన్ని కించపరిచిన వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నా. ఏడు కొండలు సాక్షిగా, ఇంద్రకీలాద్రి సాక్షిగా ప్రమాణం చేసేందుకు రావాలని సీఎం కుటుంబ సభ్యులను అడిగాను. నేను తప్పు చేయలేదని నార్కో ఎనాలిసిస్, లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నా. నేను తప్పు చేయలేదు నిబద్ధతతో నిజాయితీతో చెప్తున్నా. ముఖ్యమంత్రికి, సీఎం తనయుడికి చెప్తున్నా. మీడియా సమక్షంలో కల్తీ మద్యం గురించి రాష్ట్ర ప్రజలకు నా నిజాయితి చూపించాను. ఎవరో తెలియని పాపాన్ని నాకు అంటిస్తున్నారు' అని జోగి రమేశ్ మీడియాతో అన్నారు. ంబెనీ ఖీ।జీట: ఔజీసజీ ఒనీ।బఠ: సీఎంకు ప్రధాని ఫోన్.. మంత్రి నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు! 'సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇద్దరిని తిరుమల రావాలని 10 రోజులుగా అభ్యర్థించా. భగవద్గీత మీద ప్రమాణం చేసి చెప్పాలని అడిగా స్పందించలేదు. ఎవడో ఇబ్రహీంపట్నంలో పుట్టిన వాడు చెప్పింది విని నన్ను దోషి అంటున్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో నా పేరు లేదు, కోర్టులో నా పేరు చెప్పలేదు, దక్షిణాఫ్రికా నుంచి విడుదల చేసిన వీడియోలో నా పేరు లేదు. సిట్ అధికారులు వచ్చి నేను తప్పు చేశానని చెప్పి నిరూపిస్తే.. ఇక్కడే ఆత్మహత్య చేసుకొని చచ్చిపోతా. నన్ను రాజకీయంగా దెబ్బకొట్టు కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడవద్దు. మీకు బార్య, పిల్లలు ఉన్నారు.. ఈరోజుతో ఇదంతా ఆగిపోదు' అని మాజీ మంత్రి జోగి రమేశ్ మండిపడ్డారు.

# ప్రాణి,ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు

### గ్రామస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు

విజయవాడ,అక్టోబర్27 :మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సోమవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా తుపానుతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని... చెట్లు విరిగిపడేందుకు, వరద ముంపు సంభవించేందుకు, రోడ్లు దెబ్బతినేందుకు అవకాశమున్న ప్రాంతాలను ప్రత్యేక తనిఖీల ద్వారా గుర్తించి, ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. జేసీబీలు, మెకనైజ్డ్ రంపాలు వంటివాటిని సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న దాదాపు 175 హోర్డింగ్ పాయింట్లను తొలగించామని.. 30 శిథిల భవనాలను గుర్తించి.. అక్కడ ఎవరూ లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. లోతట్టు, కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న ప్రాంతాల వారిని సురక్షితంగా ఉంచేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 189 పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచామని.. గర్భిణీలు, తక్షణ వైద్య సహాయం అవసరమైన వారిని సమీప ఆసుపత్రుల్లో ఉంచి సేవలు అందించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనూ విపత్తు స్పందన బృందాలు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వరిపంటకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నారని.. పంట కోతను వాయిదా వేసుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా వరి, పత్తి పంటలను కోసినా, వాటిని సురక్షితంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. రిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు, సహాయసహకారాలు అందించేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయానికి కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) ఏర్పాటుచేశామని.. రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులు 24బీ7 ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారన్నారు. అపోహలను నమ్మకుండా కచ్చితమైన సమాచారానికి ఈ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని, ఏదైనా ఇబ్బంది ఉన్నా ఫోన్ చేసి చెబితే తక్షణమే బృందాలను పంపి సమస్యను సరిదిద్దనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

# తాగొచ్చి వేధించే భర్త

### మెడకు తాడు బిగించి కడతేర్చిన భార్య

### దర్యాప్తులో వెల్లడైన మీర్‌పేట మర్డర్ కేసు

హైదరాబాద్,అక్టోబర్27 : మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న అనుమానాస్పద మరణం కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్తను తానే గొంతు బిగించి చంపినట్లు భార్య ఒప్పుకుంది. భర్త ప్రతీ రోజూ తాగి వచ్చి హింసిస్తుండటంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అక్టోబర్ 20వ తేదీన ప్రగతి నగర్ కాలనీ, జిల్లెలగూడకు చెందిన అలంపల్లి సత్యమ్మ అనే మహిళ తన పెద్ద కుమారుడు అలంపల్లి విజయ్ కుమార్ (42) అనుమానాస్పద స్థితిలో చనిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్య కోణంలో కూడా విచారణ చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో మెడపై లిగేచర్ గుర్తులు కనిపించడంతో హత్య అనుమానం నిజమైంది. ఈ నేపథ్యంలోనే మృతుడి తమ్ముడు అలంపల్లి విజయ్ భాస్కర్ తన అన్న మరణానికి అన్న భార్య అలంపల్లి సంధ్య కారణమని పోలీసులకు తెలిపాడు. మర్డర్ గురించి ఆమే తనకు స్వయంగా చెప్పిందని అన్నాడు. దీంతో పోలీసులు సోమవారం సంధ్యను అరెస్ట్ చేశారు. విచారణలో సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. భర్త మద్యం మత్తులో తరచూ ఆమెను కొట్టేవాడు. ఇతరులతో సంబంధం అంటకట్టి వేధించేవాడు. అక్టోబర్ 19వ తేదీ రాత్రి విజయ్ కుమార్ మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. సంధ్యతో గొడవపెట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన సంధ్య చున్నీతో భర్త గొంతు బిగించి చంపింది. మర్డర్ కేసు నుంచి తప్పించుకోవడానికి భర్త అపస్మారక స్థితిలో ఉన్నట్లు నటించి ఆసుపత్రికి తీసుకెళ్లింది. వైద్యులు విజయ్ కుమార్ చనిపోయినట్లు ధ్రువీకరించారు. అతడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్తను హత్య చేయడానికి సంధ్య ఉపయోగించిన చున్నీ, తాడును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తం

### పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి,అక్టోబర్27 :మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు పౌర సరఫరాల శాఖ సిద్ధమైందని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీవ్యాప్తంగా 12 జిల్లాల్లో తుపాను ప్రభావం అత్యధికంగా ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, వెస్ట్ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల్లో రేపు(మంగళవారం) ఉదయం 9 గంటల నుంచి రేషన్ షాపుల్లో నిత్యావసరాల సరుకులు అందజేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సేవలు అందించేందుకు పౌర సరఫరాలశాఖ సిద్ధంగా ఉందని వివరించారు. 12జిల్లాల్లో 14,145...రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. 7లక్షలమంది లబ్దిదారులకు ఉపయోగపడేలా నిత్యావసరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో జనరేటర్స్ అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.జనరేటర్స్‌కు అవసరమైన డీజిల్, కిరోసిన్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. 12 జిల్లాల్లో 626 పెట్రోల్, డీజిల్ ఆయిల్ కంపెనీ అవుట్‌లెట్లు ఉన్నాయని వివరించారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా ఉండేందుకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి 3,543 లీటర్ల పెట్రోల్, డీజిల్‌ని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతలకు 30,000 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని... వీటిని వినియోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

# ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు

### వెలిగల్లు ప్రాజెక్టుకు భారీగా వరద

అన్నమయ్య,అక్టోబర్27 : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో పాపాగ్ని నదిపై నిర్మించిన వెలిగల్లు ప్రాజెక్టుకు ఎగువన కురిసిన వర్షాల కారణంగా భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 4.64 టీఎంసీలు కాగా.. ఇప్పటివరకు 3.8 టీఎంసీల నీరు చేరింది. ఎగువ నుంచి 1000 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండటంతో.. రానున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి 800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాత్రివేళ ఏ మాత్రం వరదనీరు చేరినా ప్రాజెక్టుకు ఇబ్బంది లేకుండా ముందస్తుగానే నీటిమట్టం తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని డీఈ శిరీశ్ కుమార్ తెలిపారు. ప్రాజెక్టు గేటు ఎత్తడంతో పాపాగ్ని నదిలో నీటి ఉధృతి పెరిగింది. దీంతో దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలంలో నిర్మించిన జర్రికోన ప్రాజెక్ట్ వరద నీటితో నిండి అలుగు పారుతోంది. అలుగు నుంచి వచ్చే నీరు బహుదా నదికి చేరడంతో దిగువన ఉన్న సుండుపల్లి మండల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# తుఫాన్‌పై పుకార్లు నమ్మొద్దు: అనిత

అమరావతి,అక్టోబర్27 'మొంథా' తుపాను నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత సూచించారు. తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలని.. థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని పేర్కొన్నారు. సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని.. తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు. ఇదిలావుంటే మొంథా తుపాన్ ప్రభావంతో సంభవించే ఎలాంటి విపత్తులనైన ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు సూచనలతో సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. సోమవారం చీరాల మండలం వాడరేవు సముద్ర తీర ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. వాడరేవులోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునవాసకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. భోజన వసతి, వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో 75 పునరావాస కేంద్రాలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అల్లకల్లోలంగా అంతర్వేది సముద్ర తీరం

కాకినాడ,అక్టోబర్27 : 'మొంథా' తుపాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. తుపాను ప్రభావంతో సముద్రంలోని అలలు ఎగసి పడుతున్నాయి. విశాఖ, కాకినాడ, ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం.. తదితర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా తమ బోట్లను ఫ్లలెపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లోనే నిలిపివేశారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కొత్తపేట డీఎస్పీ సుంకరపు మురళీమోహన్ తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి తమ బృందాలతో ప్రజలను అప్రమత్తం చేశారు. ఇవాళ్టి నుంచి 29వ తేదీ వరకు తుపాను ప్రభావం విపరీతంగా ఉంటుందని, గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంటుందని.. ప్రజలెవరూ అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని వారు సూచించారు. మొంథా తుపాను కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు తూర్పుగోదావరి జిల్లాలోని ఏలేరు కాలువ ఉధృతి పెరిగింది. భారీగా వరద వచ్చి చేరుతుండటంతో ఏలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో సామర్లకోట-పిఠాపురం రోడ్డులోని పెద్ద ఏలేరు బ్రిడ్జి వద్ద ప్రవాహ ఉధృతి పెరిగింది. ఈ నేపథ్యంలో దిగువ ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

# కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పు

### పదేళ్లు దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచారు

### మరోమారు హరీష్ రావుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి

హైదరాబాద్ : కవిత చేసిన ఆరోపణలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. మీ కుటుంబంలో గొడవలు పెట్టుకుని.. మంత్రివర్గాన్ని విమర్శించడమేంటని మండిపడ్డారు. మేమే రాజులం.. మేమే మంత్రులం అన్నట్లుగా పరిపాలన చేశారు. పదేళ్లు పాలించిన హరీశ్‌రావు.. రాష్ట్ర కేబినెట్‌లో పంపకాల గురించి మాట్లాడుకున్నారంటూ మాట్లాడతారా? నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తారా? అబద్ధాలు పదిసార్లు చెప్పి నిజం అని నమ్మించే పనిలో హరీశ్‌రావు ఉన్నారని అంటూ మంత్రి ధ్వజమెత్తారు. కేబినెట్ మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 'దండుపాళ్యం అని మమ్మల్ని అంటున్నావు.. పదేళ్లు మీరు స్టువర్టుపురం దొంగల్లా పంచుకున్నారా..?, పదేళ్లు మీ కేబినెట్‌లో అసలు మాట్లాడే అవకాశమే లేదు కదా..? ఐతే మీరు.. మీ బామ్మర్ది? మీ మామే కదా..? మాట్లాడింది. కనీసం హోంమంత్రిని కూడా ప్రజా భవన్‌కు రానియని చరిత్ర మీది. సామాన్య కార్యకర్తలే ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారు. దళితులు.. బలహీన వర్గాల బిడ్డలం కేబినెట్‌లో ఉన్నాం. బడుగు.. బలహీన వర్గాలు అంటే నీకు ఎందుకు అంత చిన్నచూపు. కేబినెట్ మీద విషం కక్కినావు. హరీశ్‌రావు నామినేషన్ వేసే సిద్దిపేట వేంకటేశ్వర స్వామి ఆలయంకి రమ్మంటే తోక ముడిచాడు. హరీశ్‌రావు? అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వస్తా అని.. ఇప్పటి మేము కాదు.. మా కొప్పుల ఈశ్వర్ వస్తాడు అంటున్నారు. తోక ముడిచావు హరీశ్‌రావు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడటం మానుకో అంటూ మంత్రి లక్ష్మణ్ హితవు పలికారు.

# పూజల పేరుతో మత్తుమందు చల్లి దోపిడీ

### దొంగబాబా ఆటకట్టించిన పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్27 : దుండిగల్ ప్రాంతంలో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని దొంగ బాబాల అవతారమెత్తి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని చూసిన ఓ ముఠా ఆటను పోలీసులు కట్టించారు. పూజల పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ఆ తర్వాత మత్తుమందు చల్లి అపస్మారక స్థితిలో ఉన్న వారి నుంచి నగదు దోచుకుంటున్న ఈ కేటుగాళ్లను పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ వ్యక్తి దొంగ 'బాబా' అవతారం ఎత్తి, తన ముఠాతో కలిసి మోసాలకు పాల్పడుతున్నాడు. వీరు అమాయకులను లక్ష్యం చేసుకుని, వారి సమస్యలు పరిష్కరిస్తామని నమ్మించి పూజల పేరుతో ఇళ్లకు వెళ్లేవారు. పూజ సాకుతో మత్తుమందు చల్లి బాధితులు అపస్మారక స్థితికి చేరుకోగానే.. వారి వద్ద ఉన్న నగదును ఉడాయించడం ఈ ముఠా పద్ధతి. ఈ దొంగ బాబాల బాగోతంపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి ముఠాలోని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అయితే, ముఠాలో ఉన్న మరొకరు పరారీలో ఉన్నారు. పోలీసులు ఈ ముఠా నుంచి కీలక సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. డబ్బుల కోసం మాయమాటలు, మత్తుమందులు, ఆఖరికి బెదిరింపులకు కూడా సిద్ధపడిన ఈ ముఠా భరతం పట్టడంతో దుండిగల్ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పదేళ్ల పాటు బందిపోట్ల లాగా తెలంగాణ దోపిడీ

### బావా,బామ్మర్దుల తీరుపై మండిపడ్డ అద్దంకి

హైదరాబాద్,అక్టోబర్2 : బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.' అంటూ అద్దంకి తిట్లదండకం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పారిపోయిన హరీశ్.. ఇప్పుడు అడ్లూరిని చూసి పారిపోయారని అద్దంకి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అమ్మపాలు తాగి రొమ్ము గుద్దే రకం అంటూ ఆరోపించారు. సొంత మనిషి కవిత.. తనకి అన్యాయం జరిగిందని చెప్పినా పట్టించుకోవడం లేదని అద్దంకి అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపించడం.. తెలంగాణను దోచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి లైసెన్స్ ఇచ్చినట్టు అయింది అని అద్దంకి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇక, క్రియాశీల రాజకీయాలకు వస్తాడో లేదో తెలియదంటూ కూడా అద్దంకి కామెంట్ చేశారు.

# ఇంద్రకీలాద్రిపై రాజకీయ విమర్శలకు తావులేదు

విజయవాడ,అక్టోబర్27 :విజయవాడ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ పరిధిలో ఎలాంటి రాజకీయ విమర్శలు చేయొద్దని పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజకీయ పక్షాలు అందరికీ ఇదే కీలక విజ్ఞప్తి చేశారు. ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణం పవిత్రమైనదని.. దయచేసి అమ్మవారి ప్రాంగణంలో రాజకీయ ఉపన్యాసాలు, రాజకీయ ఆరోపణలు చేయటం మానుకోవాలని సూచించారు పాలకమండలి సభ్యులు. దుర్గగుడి ప్రాంగణం, ఘాట్ రోడ్డు, కామదేను అమ్మవారి ఆలయం, కనకదుర్గా నగర్ సమీప ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ అంశాలకు తావులేదని స్పష్టం చేశారు పాలకమండలి సభ్యులు. దేవాలయ సమీపంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని చెప్పుకొచ్చారు.

# సంపాదకీయం

## తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్‌ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్‌ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోయింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

# అతి ప్రమాదకరమైన మలుపు



యూరోపియన్ దేశాలకు రష్యాపట్ల గలది బద్ధ శత్రుత్వం. ట్రంప్ కన్న ముందు అమెరికాదీ అదే విధానం. ఇపుడు ట్రంప్ తప్పుకున్నా యూరప్ ధోరణిలో మార్పులేదు. అందుకు ఒకే ఒక కారణం కనిపిస్తున్నది. యూరప్‌లో పైన పేర్కొన్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలకు తమ వలసవాద, సామ్రాజ్యవాద ధోరణులు ఇప్పటికీ మాసిపోలేదు. అందుకే, నాటో కూటమిని నానాటికీ రష్యా వైపు విస్తరించి, చుట్టుముట్టి, లొంగదీసుకుని, అక్కడి అపారమైన వనరులను కొల్లగొట్టే దీర్ఘకాలిక పథకంలో భాగంగా ఉక్రెయిన్‌ను ఒకపావువలే ఉపయోగించుకుంటున్నారు. ఈ శక్తులతో తన గత అనుభవాల దృష్టా తన ఆత్మరక్షణ కోసం రష్యా తన చర్యలు తాను తీసుకుంటున్నది. ఈ విషయం అర్థమైన ట్రంప్, నాటోలో ఉక్రెయిన్ సభ్యత్వ అంశంపైనే రష్యా ఈ యుద్ధం ఆరంభించినట్లు స్పష్టంగా పేర్కొన్నారు. మూడేళ్ల ఉక్రెయిన్ యుద్ధం నెమ్మనెమ్మదిగానైనా పరిష్కారం వైపు కదలుతున్నదనే అభిప్రాయం కలుగుతున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదకరమైన మలుపు తిరిగింది. అది కూడా అతి ప్రమాదరకంగా. ఉక్రెయిన్ రహస్య బలగాలు ఈ నెల ఒకటిన సాహసోపేతంగా, చాకచక్యంగా 41 రష్యన్ యుద్ధవిమానాలను, క్రిమియా వంతెనను పేల్చివేసిన తర్వాత, ఇక రష్యా ప్రతీకార దాడి ఎంత తీవ్రంగా ఉండగలదోనని ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తున్నది. ఆ దాడి ఓర్షెనిక్ మధ్యంతర శ్రేణి క్షిపణి ప్రయోగాల నుంచి స్వల్పస్థాయి అణ్వస్త్రాల వరకు ఏదైనా కావచ్చునని ఊహాగానాలు సాగుతున్నాయి. రెండింటిలో ఏది జరిగినా అది ఉక్రెయిన్‌కు ఈ మూడేళ్లలో ఎప్పుడూ లేనంతటి విధ్వంసకరమవుతుంది. అదే సమయంలో ఆ తర్వాత నుంచి రెండు వైపులా దాడులు, ఎదురు దాడులతో యుద్ధం ఏ విధంగా పరిణమించేదీ ఎవరూ ఊహించలేరు. యుద్ధం మూడేళ్ల కాలంలో అనేక ఎగుడుదిగుడులను చూసింది. అందుకు పరిష్కారాన్ని అన్వేషించటం మాత్రం గత జనవరిలో డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అధ్యక్షుడైన తర్వాత మొదలైంది.

తన కన్న ముందటి అధ్యక్షుడు బైడెన్ ఉద్దేశపూర్వకంగానే యుద్ధం కొనసాగేట్లు చూసారు. యూరోపియన్ దేశాలతో కలిసి ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, నిధులు అందజేస్తూపోయారు. అయినప్పటికీ ఉక్రెయిన్ గెలవకపోవటమే గాక పెద్ద ఎత్తున నష్టాలు ఎదుర్కొంటూ భూభాగాలను 20 శాతం వరకు కోల్పోయినా, అధ్యక్షుడు జెలెనెస్కీని రష్యాతో తమ వైరంలో ఒక పావుగా ఉపయోగించుకుంటూ పోయారు తప్ప రాజీ పడనివ్వలేదు. ట్రంప్ కూడా మొదట ఉక్రెయిన్‌కు మద్దతు దారే అయినా, తర్వాత ఆలోచనలు మారాయి. యుద్ధాలు, ప్రాణనష్టాలు గాక రాజీలు జరగాలని, తాను గెలిచినట్లయితే ఆ దిశగా ప్రయత్నించగలనని ప్రచార సమయంలోనే పలుమార్లు ప్రకటించారు. గెలిచిన వెంటనే ఆ ప్రయత్నాలు ప్రారంభించారు కూడా. రాజీమార్గం ఏమిటన్న విషయమై తన సూచనలు తాను ఇదమిత్థంగా చేసారు. కాని, ట్రంప్ వైఖరిని ప్రచార కాలంలోనే వ్యతిరేకించిన జెలెనెస్కీ, యూరోపియన్ దేశాలు, రాజీ ప్రయత్నాలను భంగపరిచేందుకు మొదటినుంచి ఈరోజు వరకు తమ ప్రయత్నాలు తాము చేస్తూ వస్తున్నాయి. అంతేకాదు ట్రంప్‌ను ఏదో విధంగా బైడెన్ మార్గానికి మళ్లించి రష్యా పై యుద్ధంలో భాగస్వామిని చేయజూస్తున్నాయి. వీటన్నింటి మధ్య ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌లను తన పద్ధతిలో తాను ముఖాముఖిగా పరస్పర చర్చల కోసం ఒప్పించగలిగారు. ఆమేరకు రెండు దేశాల ప్రతినిధులు టర్కీ నగరం ఇస్తాంబుల్‌లో మే 16 న సమావేశమై, కొందరు యుద్ధ ఖైదీల మార్పిడి కోసం అంగీకరించటం మినహా మరేమీ చేయలేకపోయారు. తర్వాత ఈ నెల 2 న మరోమారు అక్కడే చర్చించి మరి కొందరు ఖైదీల విషయమై అంగీకారానికి వచ్చారు. రెండు చర్చల మధ్య మరొక పురోగతి కనిపించింది. అది, సమస్య పరిష్కారానికి ఎవరి షరతులు ఏమిటో లిఖిత పూర్వక పత్రాలను 'మెమోరాండాల' పేరిట అందజేసుకోవటం. ఆ విధంగా రెండడుగులు ముందుకు పడిన మీదట మునుముందు చర్చలలో ఏ రాజీలు కుదిరి సమస్య ఒక కొలిక్కి వచ్చేదో తెలియదు. కాని, సరిగా ఆ రెండవ విడత చర్చలకు ముందు రోజున ఉక్రెయిన్ రహస్య బలగాలు రష్యన్ వైమానిక స్థావరాలపై భీకరమైన దాడులు జరిపాయి. నిజానికి ఆ దాడుల దరిమిలా రష్యన్లు వెంటనే ఇస్తాంబుల్ చర్చలను బహిష్కరించి ఉండవలసింది. సర్వసాధారణంగా జరిగేది అదే. కాని వారు ఆశ్చర్యకరంగా చర్చలకు వెళ్లారు. అటువంటి నిర్ణయానికి కారణాలను చెప్పలేము గాని, తమ పక్షాన మాత్రం యథావిధిగా ఖైదీల మార్పిడి ఒప్పందం చేసుకుని, తమ షరతుల మెమోరాండాన్ని ఎదుటి పక్షానికి అందజేసి, వారి పత్రాన్ని తీసుకుని వచ్చి వేసారు. కేవలం ఊహాగానం చేయాలంటే ఇందులో మూడు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ దాడి దృష్టా కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. జెలెనెస్కీ స్వయంగా వివరించిన దానిని బట్టి, ఆ దాడికి సన్నాహాలు 18 నెలలుగా జరుగుతున్నాయి. అనగా, రష్యన్ వైమానిక స్థావరాల సమీపంలో గల ట్రక్కుల నుంచి డ్రోన్లను ఎపుడంటే అపుడు ప్రయోగించగల అవకాశం ఉంది. అటువంటపుడు సరిగా ఇస్తాంబుల్ చర్చల ముందు రోజునే ఆ పని ఎందుకు చేసినట్లు? దానిని బట్టి ఆ చర్చలు, రాజీలు ఉక్రెయిన్‌కు, దానిని వెన్నంటి నిలుస్తూ యుద్ధానికే రెచ్చగొడుతున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి యూరోపియన్ దేశాలకు ఇష్టం లేదనుకోవాలి. అంతటి తీవ్రమైన దాడులకు భయపడిపోయి రష్యా తమ షరతుల ప్రకారం రాజీకి రావాలి లేదా యుద్ధం కొనసాగుదలకు సిద్ధపడాలి. తాము కోరుతున్న ప్రకారం అమెరికా అధ్యక్షుడు బైడెన్ వలెనే యుద్ధంలో భాగస్వామి కావటం లేదు గనుక, తాము ఆయనను లెక్క జేయబోమనే సందేశం పంపాలి. అమెరికా ఉపసంహరించుకున్నా ఉక్రెయిన్‌కు "చివరికంటూ" మద్దతు నివ్వగల మని ఇప్పటికే ప్రకటించినందున, ఆ ప్రకారం వ్యవహరించాలి. ఈ దాడి వెనుక జెలెనెస్కీ ఒక ప్రకటన చేస్తూ, ఒకవేళ రష్యా తిరిగి దాడి జరిపితే తాము "ఇప్పటికన్నా" పెద్ద దాడి జరపగలమనటం గమనించదగ్గది. అనగా, ఉక్రెయిన్, యూరప్‌లు కలిసి యుద్ధాన్ని కొనసాగించేందుకు, రష్యన్ ప్రతిపాదనలను ఎంతమాత్రం అంగీకరించకపోయేందుకు సిద్ధపడ్డాయనే అభిప్రాయం కలుగుతున్నది. ట్రంప్ మౌనం ఈ పరిస్థితి అంతా అర్థమైనందువల్లనేనా? యూరోపియన్ దేశాలకు రష్యాపట్ల గలది బద్ధశత్రుత్వం. ట్రంప్ కన్న ముందు అమెరికాదీ అదే విధానం. ఇపుడు ట్రంప్ తప్పుకున్నా యూరప్ ధోరణిలో మార్పులేదు. అందుకు ఒకే ఒక కారణం కనిపిస్తున్నది. యూరప్‌లో పైన పేర్కొన్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలకు తమ వలసవాద, సామ్రాజ్యవాద ధోరణులు ఇప్పటికీ మాసిపోలేదు. అందుకే, నాటో కూటమిని నానాటికీ రష్యా వైపు విస్తరించి, చుట్టుముట్టి, లొంగదీసుకుని, అక్కడి అపారమైన వనరులను కొల్లగొట్టే దీర్ఘకాలిక పథకంలో భాగంగా ఉక్రెయిన్‌ను ఒకపావువలే ఉపయోగించుకుంటున్నారు.

## కార్తీక సోమవారంతో శైవాలయాల్లో భక్తుల రద్దీ

**వేకువ జామునే పుణ్యస్నానాలతో ఆలయాలకు చేరిక**

**పాదగయ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు**

కాకినాడ,అక్టోబర్27 : కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో భక్తుల ర ద్దీ పెరిగింది. ఉదయం నుంచే పరమేశ్వరుడికి అభిషేకాలు జరిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుండి పాదగయ పుష్కరినిలో పవిత్ర స్నానమాచరించి.. కార్తీక దీపాలు వెలిగిస్తూ.. ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పాదగయ క్షేత్రంలో కార్తీక మాస మొదటి సోమవార వైభవం.. పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని పాదగయ క్షేత్రం, త్రిగయా క్షేత్రాల్లో ముఖ్యమైనదిగా ప్రసిద్ధి చెందిన పవిత్ర స్థలం. ఇక్కడి శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పురుహూతికా దేవి శక్తిపీఠంతో కలిసి ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని అత్యంత పవిత్రమైన ప్రాంతంగా స్థానిక భక్తజనం నమ్ముతారు. ఈ ఆలయం శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ప్రథమ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ మహారాజు జన్మభూమిగా కూడా ప్రసిద్ధి. పురాణాల ప్రకారం, గయాసురుడి యజ్ఞాన్ని కుక్కుట (కోడి) రూపంలో భంగం చేసిన శివుడు ఇక్కడ కుక్కుటేశ్వరుడిగా స్థిరపడ్డారని ప్రతీతి. తెల్లని లింగస్వరూపంలో దర్శనమిచ్చే స్వామివారు, పితృముక్తి కోసం భక్తులకు మొదటి గయాగా ప్రసిద్ధి చెందారు. కార్తీక మాసం మొదటి సోమవారంసందర్భంగా, ఈ పవిత్ర క్షేత్రం భక్తులతో అలరారుతోంది. తెల్లవారుజాము నుండే పాదగయ పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసిన భక్తజనం, కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్పిస్తున్నారు. ఈ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి. సూర్యోదయానికి ముందు నిద్రలేచి, నదీ స్నానం చేసి, మహామృత్యుంజయ మంత్రాలు జపించడం, ఆవునేతి లేదా నువ్వుల నూనెతో దీపారాధన చేయడం వంటి ఈ నియమాలు పాటించినవారు పుణ్యఫలం పొందుతారని పండితులు చెబుతున్నారు. పాదగయ పుష్కరిణి ప్రాంతంలో ఇప్పుడు దేవదీపాల జ్యోతి, 'హర మహాదేవ' గానాలు, భక్తుల భక్తిభావనలు కలిసి ఒక దైవిక వాతావరణం కనిపిస్తోంది.


## ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

**ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి**

కడప : దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌ఐఎన్‌ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

## భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !

తిరుమల : భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబో తున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు. ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన. పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!



ఆధ్యాత్మికం

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ◆ ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించు కోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండల వివో ఏలపై సీసీల వేధింపులు అరికట్టాలి..!

## ◆ సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్..



**భూపాలపల్లి, అక్టోబర్ - 27:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని శ్రీ మహాలక్ష్మి మహిళసంఘంలో వివో ఏలుగా విధులు నిర్వహిస్తున్న 36 వివో లను మానసిక వేధింపులకు, సూటి పోటి మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్న సీసీలను తక్షణమే సస్పెండ్ చేయాలని మారపల్లి మల్లేష్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్ళ సమస్యలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సమస్య పరిష్కారం చేయడంలో జిల్లా ఉన్నతాధికారి అయినటువంటి పీడి గారు నిర్లక్ష్యం చేస్తూ చూస్తున్న వైఖరిని సరైనది కాదని అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి, ఎమ్మెల్యే, దృష్టికి తీసుకుపోయిన కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉందని, సమస్య పరిష్కారం వైపు ఆలోచించిన దాఖలాలు కానరావడం లేదని మండిపడ్డారు. వివో ఏ లకు వారి పరిధిలో ఉన్నటువంటి మహిళా సంఘాలకు లింకేజీ లోన్ లు ఇవ్వకుండా శ్రీనిధి గ్రేడింగులు చేయకుండా హెచ్ ఎల్ పి లు రోల్ బ్యాగు చేసి మీరు పని చేయడం లేదని సంఘాలకు తప్పుడు సమాచారం ఇస్తూ గత నెలలో చేసినటువంటి పనులను గత సంవత్సరం కాలంలో మీ రికార్డులు మొత్తం తీసుకురావాలని లేకపోతే మిమ్మల్ని తొలగిస్తానని హుకుం జారీ చేస్తున్నారు. వారి యొక్క లాగిన్‌లో ఎంట్రీ చేయకుండా, జీతాలు రాకుండా, వారి కడుపు మీద కొడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిఆర్డిఓ పిడి లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమారస్వామి, వివోఎల మండల అధ్యక్షురాలు కొమురవెల్లి రజిత, కార్యదర్శి కోడూరి ఓంకార్, కోశాధికారి రామ్, కోమలత, సహాయ కార్యదర్శి కొత్తూరి సాలన్న, గౌరవ అధ్యక్షురాలు రుక్మాబాయి, జ్యోతి, మమత, సుగుణ, శ్వేత, రాజేశ్వరి, కృష్ణవేణి, రజిత, సంధ్య, స్రవంతి, సల్పాల రమేష్, రామస్వామి, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

## ◆ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించు కున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శీలం రాజ్ కుమార్ ఆత్మహత్య ఘటనపై న్యాయం చేయాలి

## ◆ భాద్యులైన నిందితులను అరెస్ట్ చేయాలి ◆ భాదితుని తల్లి శీలం రాజేశ్వరి డిమాండ్



**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ కి చెందిన తన కుమారుడు ఐన శీలం రాజ్ కుమార్ (28)ఏండ్ల యువకుడు ఆత్మహత్య చేసుకొని చనిపోయిన విషయంలో తమకు న్యాయం చేయాలని, భాద్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని భాదితుని తల్లి శీలం రాజేశ్వరి ఇచ్చిన ఒక ప్రకటనలో పత్రికా ముఖంగా డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీకి చెందిన శీలం రాజ్ కుమార్ పై అక్కడ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేది 06-12-2024 రోజున జరిగిన ఒక గొడవలో అక్కడ హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అతనిపై దాడి చేసి కొట్టి వారే తేది 07-12-2024 రోజున మంథని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు కాగా, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గుండా పాపారావు తదితరులు మంథని పోలీసులను ఒత్తిడి చేయడంతో మంథని ఎస్. ఐ. దేగల రమేష్ తండ్రి కొమురయ్య తన కుమారుడిని అందరి ముందు తీవ్రంగా కొట్టడంతో అవమాన భారంతో తేది 08-12-2024 రోజు సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకోగా తలుపులు పగులగొట్టి అపస్మారక స్థితిలో ఉన్న రాజ్ కుమార్ ను మొదట మంథని ప్రభుత్వ ఆసుపత్రికి , అక్కడి నుండి కరీంనగర్ కు, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఆతరువాత మంథని పోలీసులు తమ దగ్గర నుండి తేది 12-12-2024 రోజున ఒక ధరఖాస్తు తీసుకొని శ్రీపాద కాలనీకి చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడితో పాటు హమాలీలతో కలిసి ఆరుగురిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి నుండి చికిత్స పొందుతూ, లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి చికిత్స చేపించినా ప్రయోజనం లేక సెప్టెంబర్ 19న శీలం రాజ్ కుమార్ మృతి చెందాడు. అదేరోజు స్టేషన్ లో తన భర్త శీలం దేవేందర్ తన కుమారుడి చావుకు కారణం అయిన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, శ్రీపాద కాలనీ కాంగ్రెస్ నాయకులు గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి లపై చర్యలు తీసుకోవాలని ఆత్మహత్యకు ప్రేరేపణ చేసిన కింద నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని పిర్యాదు చేయడం జరిగింది.ఈ మేరకు ఫిర్యాదు చేసి నెల రోజులు పూర్తిఐనా, పంచనామా నివేదిక లో వారి పేర్లు చేర్చి, సెక్షన్ ఆల్ట్రేషన్, అడిషనల్ ఛార్జ్షీట్ దాఖలు కోసం మంథని గౌరవ న్యాయస్థానం ఈ నెల 14 వ తేదీన అనుమతి ఇచ్చిన మంథని పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా, నిందితులు బయట తిరుగుతున్న వారిని అరెస్ట్ చేయకుండా జాప్యం చేస్తున్నారు. ఈ విషయంపై తమ ఇంటికి పరామర్శకు వచ్చిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి మొర పెట్టుకోగా అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు తమకు న్యాయం చేయాలని చెప్పి నెల రోజులు గడిచినా కూడా ఇంతవరకు తమకు న్యాయం చేయలేదు. కనీసం గౌరవ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల ప్రతులు కూడా ఇవ్వడం లేదు. ఇప్పటికైనా తమ కుమారుడి చావుకు కారణం అయిన ఫిర్యాదు లో పేర్కొన్న నాయకులపై, మంథని పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నిందితులైన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తదితరులను వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించి తమకు న్యాయం చేయాలని భాదితుని తల్లి శీలం రాజేశ్వరి పోలీస్ అధికారులను ఈ ప్రకటన ద్వారా పత్రికా ముఖంగా కోరారు.

# గుత్తేదారు నిర్లక్ష్యం..ప్రజలకు ఇబ్బందులు....

**ముత్తారం.అక్టోబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్మాణంలో ఉన్న నూతన తహసిల్దార్ కార్యాలయ భవన పనుల్లో గుత్తేదారు నిర్లక్ష్యం వహిస్తున్నాడని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.నూతన భవన నిర్మాణ సమయంలో తవ్వకాలు చేపట్టే క్రమంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ప్రహరీ గోడ కూలిపోవడంతో పాటు మండల కేంద్రంలోని మూడో,నాలుగో వార్డులకు నీరు సరఫరా చేసే పైప్‌లైన్ కూడా దెబ్బతింది.నెలలు గడిచినా ఇప్పటి వరకు గుత్తేదారు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి ప్రహరీ గోడ కూలిపోవడంతో రోగులు,సిబ్బంది కూడా అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.గుత్తేదారు నిర్లక్ష్యంపై బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పైప్‌లైన్ మరమ్మత్తు చేసి,ఆస్పత్రి ప్రహరీ గోడను పునర్నిర్మించాలని అధికారులను కోరారు.





# బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి, అక్టోబర్ 27:(ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు(జాతర) - 2025 గోడ పత్రికను సోమవారం ఉదయం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వరస్వామి వారి జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే ఈ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు, అట్టి అన్ని పనులు పూర్తి కావస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పేలా సభను విజయవంతం చేయండి

## - ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజన్న



**మానకొండూర్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బుడిగె జంగాల కాలనీ కమిటీ హాల్ వద్ద ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కపెల్లి పౌలు ఆద్వర్యంలో దళితుల ఆత్మగౌరవ సభ కోసం సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.ఎంఆర్పిఎస్ జిల్లా ఇంఛార్జి మంద రాజన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...... దళితుడైన సుప్రీం కోర్టు జడ్జి గవాయిపై దాడి జరిగి 21రోజులు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, ప్రజా సంఘాలు గానీ స్పందించడంలేదని, జడ్జి అగ్రవర్ణలాకు చెందిన వాడైతే రాజకీయ పార్టీలు ఏ విధంగా స్ఫందించేవో గ్రహించాలన్నారు. దాడి చేసిన వ్యక్తిపై సుమోటో కేసు పెట్టి అరెస్ట్ చేయకుండా ప్రభుత్వాలు దాస్తున్నాయని ఆరోపిస్తూ సిజేపై జరిగిన దాడిని దళితులందరిపై జరిగినట్లుగా భావించి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే దళితుల ఆత్మగౌరవ సభకు హాజరై రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ వెగురుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రాపాక సంజీవ్, బుడిగె జంగ నాయకులు నూనె కోంరయ్య, సిరిగిరి రాజయ్య,సిరిగిరి సారయ్య, పస్రం రమేష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు.ఎ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లిరాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పేద ప్రజలకు వరం

## - కొత్త ఉజ్వల 2.0 కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి

## - మాజీ బీజేపీ జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్



**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలంలోని పేద కుటుంబాలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని బీజేపీ జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు.ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించడం వల్ల పేద మహిళలు పొగరహిత వంటకు అలవాటు పడతారు. ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి, పర్యావరణం శుభ్రంగా ఉంటుంది. ఇంధనం కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది గ్రామీణ మహిళల జీవితంలో నిజమైన మార్పు తీసుకువచ్చే పథకం అని ఆయన పేర్కొన్నారు. రామగిరి మండలంలోని అర్హులైన పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీప గ్యాస్ ఏజెన్సీ లేదా గ్రామ వలంటీర్ ద్వారా ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం వెంటనే అప్లికేషన్ సమర్పించుకోవాలని మొలుమూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అలాగే ఈ పథకం గురించి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు బీజేపీ స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. “ప్రతి పేదింట్లో గ్యాస్ చెల్లాచెదరుగా కాకుండా వెలుగుతో మెరవాలి” అన్న లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు సహాయం చేస్తారని శ్రీనివాస్ తెలిపారు. గ్యాస్ కనెక్షన్ కావాల్సినవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంకు బుక్ కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఓటర్ ఐడి కార్డ్ మీ ఫోన్ నెంబర్ మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడును దయచేసి అందరూ అప్లికేషన్ పెట్టుకోండి అని బీజేపీ మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు.

# విద్యార్థులతో పోలీస్ ఓపెన్ హౌస్...








**ఇల్లందకుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా ప్రజలకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించి, పోలీస్-ప్రజా సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో సోమవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఇల్లందకుంట జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల పిల్లలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, ఇల్లందకుంట ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, పోలీస్ స్టేషన్ పనితీరును వివరించే 17 వర్టికల్స్, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన డయల్ 100, మహిళల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్స్, నేరస్తులను గుర్తించే వేలిముద్రల గుర్తింపు వ్యవస్థ వంటి కీలక అంశాలపై అధికారులు విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా, ట్రాఫిక్ ఉల్లంఘనలు-జరిమానాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు వాటిని ఎదుర్కొనే మార్గాలు, ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావచ్చని, చట్టాలపై అవగాహన పెంచు కోవడం ద్వారా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని జమ్మికుంట రూరల్ సీఐ, ఇల్లందకుంట ఎస్సై లు కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

◆ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.. ◆ హుజురాబాద్ ఏసిపి మాధవి







**హుజురాబాద్ అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా హుజరాబాద్ సబ్ డివిజన్ కి సంబంధించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే వివిధ పరికరాల గురించి అవగాహన నిర్వహించారు. అనంతరం ఏసిపి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రైమ్ లకు సంబంధించిన అవగాహన ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహనను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6 గంటలకు సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి రాజ పల్లి మీదుగా హుజురాబాద్ చౌరస్తా వరకు ఉంటుందన్నారు. అలాగే ఈనెల 30న హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సిపి గౌస్ ఆలం పాల్గొననున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ సిఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ రామకృష్ణ, రూరల్ సీఐ, లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, సైదాపూర్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా ఇస్తామనడానికి బీసీలు బిక్షగాళ్లు కాదు

◆ చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే .... ◆ బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం

**పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బీసీలకు జనాభా దమాషా ప్రకారం 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని, పార్టీ పరంగా ఇస్తామనడానికి బీసీలు బిక్షగాళ్లు కాదని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు పార్టీలకు అతీతంగా జిల్లాలోని బీసీలందరిని కలుపుకపోయి, బీసీల హక్కుల కొరకు పోరాటం చేస్తామని బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కుల సంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకోని బీసీ రిజర్వేషన్లు కోసం కోట్లాడుతామన్నారు. త్వరలోనే అన్ని కులసంఘాలు, బీసీ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలా ముందుకు పోవాలనేదాని పై కార్యచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన నన్ను గుర్తించి పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య గారికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నానన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ తనపై నమ్మకంతో పెట్టిన భాద్యతను నేరవేరుస్తానని ఆమె అన్నారు. బీసీ జేఏసీ చైర్మెన్‌గా ఎన్నికైన దాసరి ఉషను పలు బీసీ సంఘాలు, కులసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బంధం రామ్మూర్తి, కౌన్సిలర్ మహంత కష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, బొల్లం భూమేష్, గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల బత్తుల భూమయ్య తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ , తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మిట్టపల్లి శ్రీనివాస్ మీసేవ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు, బీరం రవి మున్నూరు కాపు సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య, దొడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం సంఘటితంగా పోరాడాలి

◆ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి ◆ చదువుతోనే అభివృద్ధి సాధ్యం ◆ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

◆ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని, భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేవిదంగా వేసిన రంగవల్లులు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అధితిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి హాజరై మాట్లాడారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, వారిపై వారు చేసే పనులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పుడు సెల్ యుగం నడుస్తుందని ఇంటర్నెట్ తో లాభనష్టాలు, ఫోన్లతో కలిగే మానసిక ఒత్తిడిలతో కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ సుచరిత మెప్మా ఇన్చార్జి టిఎంసి స్వప్నతో పాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో నిఘా నేత్రాల ఏర్పాటు తప్పనిసరి

**- సిఐ సదన్ కుమార్**



**తిమ్మాపూర్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండలంలోని విద్యార్థుల ప్రైవేట్ వసతి గృహాల యజమానులతో పోలీసులు సోమవారం సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులెవరైనా గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం కలిగితే సమాచారం అందించాలని, రాత్రి 10గంటల తర్వాత ఎవరిని అనవసరంగా బయటకు పంపకుండా నమోదు ప్రక్రియను అనుసరిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒక్కో వసతి గృహానికి కనీసం ఐదు నిఘా నేత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించగా నిర్వాహకులు వాటి ఏర్పాటుకు సిఐకి హామీ ఇచ్చారు. ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది, అన్ని వసతి గృహాల యజమానులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటలు పోటీలు

**- డిపార్ట్మెంటల్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి**





**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం -త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంగాధర్, శర్వాన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ






**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో దాతలు టి.కావ్య అరవింద్ రెడ్డి సహకారంతో సోమవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ జీఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి మాట్లాడుతూ విద్యార్థినిలు వార్షిక పరీక్షలపై దృష్టి సారించి చదవాలని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.కస్తూర్బా పాఠశాల విద్యార్థునీలకు సేవా తరుణి అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం పాఠశాలలో పనిచేసే ఆయాలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ,లయన్ ఉమా రెడ్డి, లయన్ సబిత,లయన్ విమల, పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా జెసిబి, ట్రాక్టర్ల పట్టివేత

**- కాటారం ఎస్సై**

**భూపాలపల్లి/ కాటారం/ అక్టోబర్ -27: (ది క్రైమ్ న్యూస్):** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సోమవారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. కాటారం మండలం చింతకాని గ్రామ శివారులో ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న గంగారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ పై కేసు నమోదు. కాటారం గ్రామానికి చెందిన మరో ట్రాక్టర్ మరియు జెసిబి ఓనర్ కొండ గొర్ల సురేందర్ పై అతని ట్రాక్టర్ డ్రైవర్ పైన కేసు నమోదు చేయడమైందని కాటారం ఎస్సై తెలిపారు.

# నవంబర్1వ తేదిన హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీని విజయవంతం చేయండి

◆ మడిపల్లి శ్యాంబాబు మాదిగ ◆ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి



**భూపాలపల్లి/ కాటారం/ అక్టోబర్ - 27: (ది క్రైమ్ న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా ప్రజలందరూ ప్రజా స్వామిక వాదులందరు ముక్త కంఠంతో గావాయి గారి ఫోటో మాస్క్ ధరించి నిరసన ఫ్లకార్డ్‌తో తరలాలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్‌పి అనుబంధ సంఘాల అత్యవసర మండల కమిటీ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజె పై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టేందుకు భారత సమాజం సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా నవంబర్1వ తేదీన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఛలో హైదరాబాద్ నిరసన కార్యక్రమంకు పిలుపునిచ్చారు. కావునా కాటారం మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా స్వామిక వాదులు పెద్దఎత్తున తరలి రావాలని, గావాయి గారి ఫోటో మాస్క్‌లు ధరించి నిరసన ఫ్లకార్డులు పట్టుకొని ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిరిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ ఎం వై ఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మహా ముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పంగ చందు మాదిగ మండల సీనియర్ నాయకులు సడవలి, సాంబయ్య, తిప్పనపల్లి సాంబయ్య, కొమ్మాల సారంగపాణి, మొలుగూరి సంపత్, నాంసాని భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన

◆ ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం మన పూర్వ వైద్య సంప్రదాయం ◆ డాక్టర్.శరణ్య యాదవ్








**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** సెంటినరీ కాలనీలోని డాక్టర్ శరణ్య నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్‌లో రెండు రోజుల పాటు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఉచితంగా చికిత్సలు చేసి, మందులు కూడా అందించారు. ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ శిబిరం విజయవంతంగా పూర్తయింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా ఆహ్వానాన్ని మన్నించి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్ వారి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపి, సన్మానం చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్, మరియు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం మన భారతీయ సంప్రదాయం. ఈ వైద్య పద్ధతులు మన వేదాలు, పురాణాల్లో కూడా చెప్పబడ్డాయి. ప్రాచీన గ్రంథాల్లో కూడా సహజ చికిత్సల గురించి వివరంగా ఉంది. మన శరీరం పంచభూతాలతో భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం తయారైంది. ఇవి సమతుల్యంలో ఉన్నప్పుడు మనం ఆరోగ్యంగా ఉంటాం. అసమతుల్యం అయితేనే రోగాలు వస్తాయి. ప్రకృతి వైద్యం ఆ సమతుల్యతను తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తుంది. ఇలాంటి సహజ చికిత్సలతో శస్త్రచికిత్స అవసరం లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, మాజి జెడ్పిటిసి గంట రమణారెడ్డి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములు మాత్రమే తీసుకుంటామంటే ఊకునేది లేదు

◆ రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సేకరించాలి
◆ సింగరేణి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం
◆ మాజీ ఎంపీపీ అరెల్లిదేవక్క-కొమురయ్యగౌడ్



**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి ఓసీపీ-టూ విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రాజాపూర్ గ్రామంతోపాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఓసీపీ-టూ విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారు. దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదురపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు ఇప్పుడు మరోసారి కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, వన్నూర్, మంగళ్ పల్లి, వీర్లపల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్దంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూమలు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమో లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను, పోలీస్‌ను సైతం ఉరికించిన చరిత్ర గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు.

# వర్షం వస్తే నీళ్లు ఇంట్లోకి మేము బయటికి

◆ ప్రజావాణిలో కలెక్టర్కు వినతి శుభం కాలనీ ప్రెసిడెంట్ సాయి కుమార్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ బంధం కొమ్ము లో చినుకు పడితే బయటికి వెళ్లి పరిస్థితి లేదు అందుకు కారణం బహుళ అంతస్తుల నిర్మాణమే. విషయంలోకి వెళ్తే బంధకములో రెండు నాలా కాలువలు ఉన్నాయి మొదటిది పెద్ద కాలువ నాలా బంధంకొమ్ము గ్రామచివరిగా ప్రవహిస్తుంది. మరోకటి బంధంకొమ్ము హనుమాన్ ఆలయం పక్కగుండగా ప్రవహిస్తుంది . చెరువు నిండినప్పుడు వర్షకాలం లో నీరు వరదలా ప్రవహిస్తాయి, చిన్న నాలా కాలువ హనుమాన్ ఆలయం ప్రక్కన నుంచి వెళ్తూ మైత్రివ్యాలి కాలని శ్రీ శుభమ్ కాలని, గతం లో ఉన్నటువంటి పంట పొలాల మీదుగ వెళ్లి చివరిగా పెద్ద వాగులో కలుస్తుండేవి, గతంలో ప్రవాహం ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. కాని గత రెండు సంవత్సరాల నుండి ప్రక్కన ఉన్నటువంటి పంటపోలాలను మొత్తం కూడా ఒక నిర్మాణ సంస్థ కొనుగోలు చేయడం జరిగింది. ఆ నిర్మాణ సంస్థ రేకులతో నీటి ప్రవాహానికి అడ్డు గోడ నిర్మించినారు. అప్పటి నుండి శ్రీశుభమ్ కాలనీలో నీరు పొంగడం మొదలైంది. కాలువ నీరు శుభమ్ కాలనీ మీదుగ నారాయణ రెడ్డి కాలాని ఫేస్-2 నారాయణ రెడ్డి కాలని ఫేస్-1 విగ్నేష్ హామ్స్ ఎన్ బి ఆర్ కాలనీ మీదగా ప్రవహిస్తు దాదాపు నాలుగు వేల ఇండ్లు పది అపార్ట్మెంట్‌లు ఎనిమిది వేల జనాభా ఈ నీటి ప్రవాహానికి గురవుతున్నారు. వర్షాకాలం వచ్చింది అనగానే ఆ కాలనీలో ఇండ్లకు నీరు వస్తున్నాయి, అపార్ట్మెంట్ సెల్లార్లు మునిగిపోతాయి రోడ్లు అయితే వర్షం పడిన ప్రతి రోజు నరకయాతన. గత నెలలో కురిసిన భారీ వర్షాలకి అయిదు కాలనీలు వరద తో మునిగిపోవడం వలన హైడ్రి అధికారులు కూడా వచ్చి వెళ్లారు. మున్సిపాలిటీ అధికారులు నామమాత్రముగ వచ్చి చూసి వెళ్లారు. ఈ సమస్య పై దాదాపు అమీన్పూర్ మున్సిపల్ రెవెన్యూ ఇలా సంబంధిత అన్ని శాఖ అధికారులకు విన్నవించు కోవడం జరిగింది. మా సమస్య మా అవస్థల పట్ల ఏ ఒక్క అధికారి స్పందించలేదు. ప్రతి అధికారి ఈ సమస్య వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నాము చూసి కూడా మా సమస్య పరిష్కరించలేక పోయారు. దయచేసి మీరు అయిన మా సమస్యను పరిష్కరిస్తారని వేడుకుంటున్నాము. ఎనిమిది వేల జనాభా తరుపున సమస్య పరిష్కరించాలని పాదాబివందనం చేస్తున్నామన్నారు .

# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

# జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో పని చేయాలి

● అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు ● "విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై అవగాహన ● విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ● రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు

**రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలని రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సంస్థలోపారదర్శకత, జవాబుదారీతనం, సత్ప్రవర్తన పెంపే లక్ష్యంగా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుండి నవంబర్ 02వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు జి.ఎం కార్యాలయంలో రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించి, సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏరియాలో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై ఈ అవగాహన వారోత్సవాలను జరుపు కుంటున్నామని, అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు తెలుపుతుందని, ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. సింగరేణిలో అవినీతిని పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం, అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని





అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, ఎలాంటి స్వార్థం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలమని అన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరై పని గంటలను సంపూర్తిగా సంస్థ కోసమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు ఎం.రామచంద్రారెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. వెంకటరమణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, అధికారులు రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, మురళికృష్ణ, కె.ఐలయ్య, వి. సునీల్ ప్రసాద్, ఆర్.రాజేశ్వరి, ఇతర అధికారులు, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బోరాబండా డివిజన్ లో ఎమ్మెల్యే యశస్వి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బోరాబండ ప్రాంతంలో ముస్లిం సోదరులు యశస్విని రెడ్డిని ఆత్మీయంగా ఆహ్వానించి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నేతృత్వంలో తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజల గెలుపు అని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందు తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అభివృద్ధి జరగాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ యువ, ప్రజల మనసును చదివిన నాయకుడని, ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. నవీన్ యాదవ్ ప్రజల ఆశయాలను నేరవేరుస్తారని, జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతాడని, సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ములుగు, భూపాలపల్లి జిల్లాల నూతన మద్యం షాపుల ఎంపిక

● భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, అక్టోబర్ -27: (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025%-%27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో లాటరీ పద్ధతిలో నిర్వహించారు. ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు లాటరీ ప్రక్రియ చేపట్టగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియో గ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం మరియు గెజిట్ నంబర్ 50 గోవిందరావుపేట, ములుగు జిల్లా మద్యం దుకాణాలకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కమీషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాపు నెంబర్ 40కు అత్యధికంగా 77 దరఖాస్తులు రాగా, డ్రా ద్వారా 46 నెంబర్ దుకాణం ఎంపికైనట్లు తెలిపారు. డ్రా కార్యక్రమం పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈ ఎస్ ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పోలీస్ అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

- సమస్యలే ప్రధాన ఎజెండాగా సాగిన సమావేశాలు.- సీనియారిటితో పాటు సిన్సియారిటీ కూడా ముఖ్యమే..
- కార్యకర్తలకు ప్రజల సమస్యలపై దిశా-నిర్దేశం చేసిన పీపుల్ లీడర్..- కోవర్ట్ రాజకీయాలపై,గ్రూప్ రాజకీయలపై పూర్తి నివేదిక ఉంది.
- గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి. - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్..



**ఇల్లందకుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్,మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **రోడ్డు, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రణవ్..** ఇల్లందకుంట మండల పర్యటనలో భాగంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు ఎలా జరుగుతున్నాయి, ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.పలువురు వృద్ధులు ప్రణవ్ ను చూసి ఆయన్ను కలవడానికి ఉత్సాహం చూపెట్టారు. వారి తాత వొడితల రాజేశ్వర్ రావు తో ఉన్న అనుభవాలను ప్రణవ్ తో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వారదర్శనం రెండురోజులకు కుదింపు ఎలా

### ఆనాడు ఆమోదించిన ఆగమ పండితులు ఒత్తడికి తలొగ్గారా

### మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకరరెడ్డి

**తిరుపతి, అక్టోబర్27:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి తప్పుబట్టారు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని 26 మంది పీఠాధిపతుల ఆగమ సలహాల మేరకు 10 రోజుల దర్శనం ఏర్పాటు చేస్తే ఇప్పుడు దాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. ఆ రోజు పీఠాధిపతులు ఇచ్చిన సూచనలు ఇప్పుడు తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. మొత్తం 32 మంది ప్రముఖులతో చర్చించిన తర్వాతనే వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 10 రోజులపాటు ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. 2020లో జగన్ సీఎంగా ఉండగా పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి పదిరోజులు దర్శనం అందుబాటులోకి తీసుకువచ్చాం అన్నారు. కృష్ణ మూర్తి వైద్యనాథన్ అప్పుడు బోర్డు సభ్యులు ఆనాడు ఉన్నారు, ఇప్పుడు కూడా ఉన్నారు. శృంగేరీ మఠం, ఆండవాన్ వన్ మఠం, త్రిదండి ,ఉత్తరాది, వ్యాసారాజ మఠం, పేజావర్ మఠం, అహోబిల మఠం పీఠాధిపతులు సూచనలు సలహాలు తీసుకునే ఈ నిర్ణయం ఆనాడు తీసుకున్నాం. ద్రావిడ సంప్రదాయం అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. 12 మంది ఆళ్వారులు స్వామి వారిని కీర్తి, నారాయణ దివ్య ప్రబంధంగా ఇప్పటికీ నిరంతరం కొనసాగుతున్న పక్రియ. ద్రావిడ సంప్రదాయం కొనసాగించవద్దు అని వితండ వాదం చేస్తున్నారు ప్రస్తుత టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది 6మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు, మీ పరిపాలన లోపం వల్ల జరిగింది. తిరుమలలో 10 సార్లు, 12 సార్లు ఏడాదికి జరిగేవి, కాలానికి అనుగుణంగా పూర్వ కాలం నిర్ణయాల్లో మార్పులు వచ్చాయి. మీ నిర్ణయం వల్ల 10 లక్షల మందికి వైకుంఠ ఏకాదశి దర్శనం దూరం చేస్తున్నారు. మీ ఒత్తిడి వల్లే ఆగమ శాస్త్ర సలహాదారులు తలొగ్గారు, రెండు రోజులకు తగ్గించాలనే అలోచన మానుకోవాలి. స్థానికులకు దైవ దర్శనం దూరం చేయాలని చూస్తున్నారు, నాలుగేళ్లు పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి ద్వారా దర్శనం లక్షలాది మందికి మేము సమర్థవంతంగా నిర్వహించాము. శ్రీరంగం తరువాత తిరుమల లో పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి దర్శనం అందుబాటులోకి తీసుకు వచ్చాం. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పుడు ఉన్న ఈవోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్నారు. శ్రీరంగం ద్రావిడ సంస్కృతి అంటూ తెరపైకి తీసుకు వస్తున్నారు. రెండు రోజులకే కుదించాలని చేస్తున్న కుట్ర మానుకోవాలి. రెండు రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 110 కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్లే' అని భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు.

## కర్నూలు బస్ ప్రమాదం వెనకా మద్యమే మండిపడ్డ వైకాపా ప్రతినిధి శ్యామల

**అమరావతి, అక్టోబర్27:** కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు. కర్నూలు బస్సు ప్రమాదంపై ఆమె మీడియాతో మాట్లాడారు. కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.కానీ చంద్రబాబు అలా కాదు యాభై ఇళ్లకు ఒక మద్యం బెల్టు షాపును పెట్టారు. ఎవరిది సంక్షేమ పాలనో, ఎవరిది సంక్షోభ పాలనలో జనానికి తెలిసింది. చంద్రబాబు పాలనలో పరిశ్రమలు వస్తాయనీ, ఉద్యోగాలు వస్తాయని భావించారు. తీరా చూస్తే మద్యం తయారీ పరిశ్రమలు వచ్చాయి. వైఎస్ జగన్ హయాంలో తెచ్చిన సంస్కరణలను క్లోజ్ చేసి, ఊరూరా మద్యం షాపులు పెట్టారు. ఏ ఊర్లోకి వెళ్లినా బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది. మద్యం దందా ఏపీలో వ్యవస్థీకృతం అయింది. నేరగాళ్లకు ప్రభుత్వమే మంచి అవకాశం కల్పిస్తోంది. కర్నూలు బస్సు దగ్ధం వెనుక విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలే కారణం. బస్సు ప్రమాదం వెనుక కారణాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మద్యం వలనే ప్రమాదం జరిగిందన్నది వాస్తవం కాదా?. హైవే పక్కన మద్యం దుకాణాలు ఉన్న సంగతి తెలీదా?.లక్ష్మీపురంలోని మద్యం బెల్టు షాపు సీసీ ఫుటేజీని ఎందుకు బయట పెట్టటం లేదని ప్రశ్నించారు. ఆ ఊర్లో ఏకంగా మూడు బెల్టు షాపులు ఉన్నమాట వాస్తవం కాదా?.క్యూ ఆర్ కోడ్ ఉందని చెప్పిన ప్రభుత్వం బైకర్ కొనుగోలు చేసిన మద్యానికి స్కాన్ చేశారా?. ఏపీలో లక్షన్నర మద్యం బెల్టుషాపులు ఉన్నాయి.ఈ బస్సు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తప్పు చేసినా తప్పించుకోవటం చంద్రబాబుకు అలవాటే. రాష్ట్రంలో మహిళలు-చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలకు కూడా మద్యమే కారణం.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ మద్యం విచ్చలవిడి తనంపై ఎందుకు మాట్లాడరు? అరోగ్యశ్రీ నిలిపివేత, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ, కల్తీ ఆహారంతో ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థుల గురించి ఈ ప్రభుత్వం ఎందుకు మాట్లాడదు?. మద్యం వద్దు, మెడికల్ కాలేజీలే ముద్దు అని జనం అంటున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.

## ఎసిబికి చిక్కిన గ్రామ పాలనాధికారి లంచం తీసుకుంటుండగా పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్27** మరో అవినీతి చేప ఎసిబికి చిక్కింది. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ. 15వేలు లంచం తీసుకుంటూ గ్రామ పాలనాధికారి బాణావత్ శ్రీనివాస్ నాయక్ పట్టుబడ్డారు. మండల పరిధిలోని వేముకుంట గ్రామానికి చెందిన ఓ రైతు తన రెండు ఎకరాల 30 కుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం భూభారతి యాప్ లో ఈ నెల 22న స్లాట్ బుక్ చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేసేందుకు జీపీవో రూ. 60 వేలు లంచం డిమాండ్ చేయగా.. అదే రోజు బాధితుడు రూ.40 వేలు చెల్లించాడు. కాగా మిగిలిన రూ. 20వేలను చెల్లిస్తేనే పని పూర్తవుతుందని చెప్పడంతో .. చేసేదేమీ లేక మళ్లీ రూ.15 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సోమవారం రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారుల ప్రమేయం ఉందా లేదా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ రమేశ్ తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లింపులు ఏవీ

**హైదరాబాద్, అక్టోబర్27:** పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేదని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. . రెండేళ్ల నుంచి బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రాశానని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిందన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది. సాధారణ వ్యక్తికే కాదు.. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేస్తుంది. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. మజ్లీస్‌తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను దెబ్బతీస్తోంది' అని రామచందర్‌రావు ఆరోపించారు.

## అధికారిక గృహాల మరమ్మత్తులు

**హైదరాబాద్,అక్టోబర్27** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది.్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# స్పోర్ట్స్

# రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన

### కేవలం 90 ఓవర్లలోనే ముగిసిన మ్యాచ్

### రంజీలో తలపడ్డ సర్వీసెస్, అసోం జట్లు



రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన నమోదైంది. కేవలం 90 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసింది. 91 ఏళ్ల రంజీ ట్రోఫీ హిస్టరీలో ఇంత తొందరగా (ఓవర్ల పరంగా) ముగిసిన మ్యాచ్ ఇదే కావడం విశేషం. పూర్తిగా బౌలర్లు ఆధిపత్యం కనబర్చిన ఈ మ్యాచ్?లో నాలుగు ఇన్నింగ్స్?ల్లో కలిపి 32 వికెట్లు నేలకూలాయి. ఓవరాల్?గా 359 పరుగులు నమోదు అయ్యాయి.025- 26 రంజీలో భాగంగా అక్టోబర్ 25న రెండో రౌండ్ మ్యాచ్?లు ప్రారంభం అయ్యాయి. ఇందులో ఎలైట్ గ్రూప్ %జ% నుంచి సర్వీసెస్- అసోం జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో ఇరు జట్ల బౌలర్లు చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్?లో మొదట బ్యాటింగ్ చేసిన అసోం 17.2 ఓవర్లలో 103 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 29.2 ఓవర్లకు 108 రన్స్?కు కుప్పకూలింది. దీంతో తొలి రోజు ముగియక ముందే రెండు జట్లు మొదటి ఇన్నింగ్స్?ల్లో ఆలౌట్ అయ్యాయి. మొదటి రోజు చివరి సెషన్?లో అసోం జట్టు రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించింది. రెండో ఇన్నింగ్స్?లో కూడా తొలి రోజే అసోం 5 వికెట్లు కోల్పోయింది. 56-5 స్కోర్?తో తొలి రోజు ఆట మ్నుగిసింది. ఇక రెండో రోజు మొదటి సెషన్?లోనే అసోం ఆలౌటైంది. ఓవర్?నైట్ స్కోర్ 56-5 కు అసోం కేవలం 19 రన్స్? జోడించి మిగిలిన 5 వికెట్లు కోల్పోయింది. 29.3 ఓవర్లలో 75 పరుగులకు కుప్పకూలింది. ఇక 71 పరుగుల టార్గెట్?తో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా మొత్తం ఈ మ్యాచ్?లో ఇరు జట్లు కలిపి 540 బంతులు మాత్రమే ఆడాయి. ఓవరాల్?గా ఈ మ్యాచ్?లో దీంతో రంజీ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ముగిసిన మ్యాచ్?గా ఇది రికార్డు కొట్టింది. గతంలో ఈ రికార్డు ఢిల్లీ- రైల్వేస్ మ్యాచ్?పై ఉండేది. 1961-62లో ఢిల్లీ- రైల్వేస్ మధ్య మ్యాచ్? కేవలం 547 బంతుల్లోనే ముగిసింది. ఇందులో 221 పరుగులు నమోదు అయ్యాయి. యంగ్ బ్యాటర్ రియాన్ పరాగ్ ఈ మ్యాచ్?లో బౌలింగ్?లో అదరగొట్టాడు. ఈ టోర్నీలో అసోం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న రియాన్ తొలి ఇన్నింగ్స్?లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అలాగే తొలి ఇన్నింగ్స్?లో 35 పరుగులు బాది బ్యాటింగ్?లోనూ ఫర్వాలేదనిపించాడు. ఇక రెండో ఇన్నింగ్స్?లో సర్వెసెస్ కోల్పోయిన రెండు వికెట్లు కూడా రియాన్ పరాగే పడగొట్టాడు. ఇలా మ్యాచ్?లో రియాన్ 7 వికెట్లతో సత్తా చాటాడు.

# మ్యాచ్ మధ్యలో తమిమ్ ఇక్బాల్‌కు గుండెపోటు

### హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు

బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడు రెండుసార్లు గుండెపోటుకు గురయ్యాడు. దీంతో తమిమ్?ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి సీరియస్‌గానే ఉందట. అతడికి వెంటిలేటర్‌పై ట్రీట్‌మెంట్ అందిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సోమవారం మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్- షినెపుకర్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ లీగ్?లో తమిమ్ మహమ్మగన్ క్లబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో తమీమ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, అతడికి సడెన్?గా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి పరీక్షించగా స్వల్ప గుండెపోటుగా గుర్తించారు. గుండెపోటు అని తేలడం వల్ల తమిమ్?ను ఢాకా తరలించేందుకు హెలికాప్టర్ ఏర్పాటుచేశారు. కానీ, హెలిప్యాడ్‌కు వెళ్తుండగా మరోసారి హార్ట్ ఎటాక్?కు గురయ్యాడు. దీంతో తిరిగి అదే ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారని దేబాశీష్ వెల్లడించారు. అటు తమిమ్ ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.







# కోహ్లీ, రోహిత్ నాశనం కోరుకున్నారు

### ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు

సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలమవ్వాలని కొంతమంది కోరుకున్నారని, వారు రిటైర్మెంట్ ప్రకటించాలని భావించారని తెలిపాడు. ఈ ఇద్దరిపై అనవసరమైన నెగటివిటీని క్రియేట్ చేస్తూ విమర్శలు గుప్పించారని మండిపడ్డాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, రోహిత్ తొలి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కాగా.. రోహిత్ తొలి మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో ఇద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. రోహిత్(121) సెంచరీతో చెలరేగగా.. కోహ్లీ(74) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన కోహ్లీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే మాటలు వినిపించాయి. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఏబీ డివిలియర్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'ప్రజలు ఏం అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. అసలు వారిని ప్రజలు అని పిలవచ్చో లేదో కూడా తెలియదు. క్రీడాకారులు తమ కెరీర్ చివరి దశకు చేరుకోగానే.. బొద్దింకల్లా బొక్కల్లో నుంచి బయటకు వచ్చినట్లు వచ్చి విమర్శలు గుప్పిస్తారు. ఇలా ఎందుకు చేస్తారు? దేశం కోసం, క్రికెట్ కోసం తమ జీవితాన్ని ధారపోసిన ఆటగాళ్లపై ఎందుకు ఇంత నెగటివిటీని పెంచుతారు? వారిని గౌరవించుకోవడానికి ఇదే సరైన సమయం.గత కొద్ది నెలలుగా కోహ్లీ, రోహిత్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. కారణం ఏంటో తెలియదు కానీ ప్రతీ ఒక్కరు కోహ్లీ, రోహిత్‌లను తక్కువ చేసే ప్రయత్నం చేశారు. నేను కొంతమంది గురించి ఈ వ్యాఖ్యలు చేస్తున్నాను. ఎందుకంటే మెజార్టీ ప్రజలు రోహిత్, విరాట్ కోహ్లీలను ఆరాధిస్తారు. వారి అద్భుతమైన కెరీర్‌ను కొనియాడుతారు. వారి సక్సెస్‌ను సంబరాలు చేసుకుంటారు. వారి సక్సెస్‌ను మరోసారి సెలబ్రేట్ చేసుకోవడానికి ఇదే అద్భుతమైన సమయం'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.

# చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?



వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్-4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్లు ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు.



# ఐపీఎల్ 2025లో కొత్త వివాదం

### క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

### ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్

ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి.అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ కామెంట్స్ వివాదాస్పదంగా మారింది. ఇది విన్న క్రికెట్ అభిమానులు.. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని అంటున్నారు. చూడాలి మరి ఈ ఆరోపణలపై హర్భజన్ సింగ్ ఎలా స్పందిస్తాడో..

# తమ్ముడిపైనే సోదరి సెటైర్లు!

ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దీపక్ చాహర్‌పై అతని సోదరి మాలతి చాహర్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తన సోదరుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కట్టప్పలా వెన్ను పోటు పొడిచాడని సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దీపక్ చాహర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అటు బ్యాట్‌తో.. ఇటు బంతితో సత్తా చాటాడు. ముఖ్యంగా 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 పరుగులతో అజేయంగా నిలిచి ముంబై ఇండియన్స్‌కు 155 పరుగుల పోరాడే లక్ష్యాన్ని అందించాడు. అనంతరం బౌలింగ్‌లో ఓ వికెట్ తీసాడు. అయితే గత సీజన్ వరకు దీపక్ చాహర్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. వేలంలో దీపక్ చాహర్ కోసం పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోటీ పడింది. దీపక్ చాహర్ కోసం సీఎస్కే కూడా గట్టిగా ప్రయత్నించింది. కానీ ముంబై భారీ ధర పెట్టడంతో వెనకడుగు వేసింది. తొలి మ్యాచ్‌లోనే దీపక్ చాహర్ ఆ డబ్బులకు న్యాయం చేశాడు. దీపక్ చాహర్ ప్రదర్శనను ఉద్దేశించి మాలతి చాహర్.. ఇన్‌స్టా వేదికగా బాహుబలి సీన్‌లోని కట్టప్ప వెన్ను పోటు పొడిచే సన్నివేశాన్ని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. చాహర్ వెన్ను పోటు పొడిచాడనే ఉద్దేశంతో ధోనీ కూడా మ్యాచ్ అనంతరం అతన్ని బ్యాట్‌తో బాదాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులే చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29), తిలక్ వర్మ(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31)టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో దీపక్ చాహర్(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. అనంతరం సీఎస్కే 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది.


# విశ్వజ



## ఈ ఫేస్ మాస్క్ రాసుకుంటే.. మీ ముఖం చందమామలా తళతళా మెరిసిపోతుంది, ఎలా చేసుకోవాలంటే?

ఈ ఎండా కాలంలో బయటకు వెళ్లడం తప్పదు. ఇలా బయటికి వెళ్ళినప్పుడు ఎండ కిరణాల ప్రభావంతో చర్మం చాలా వరకు దెబ్బతింటుంది. ఎండ వేడికి చర్మం నల్లబారడం, మొటిమలు, మచ్చలు రావడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. మార్కెట్‌లో దొరికే కెమికల్ ఆధారిత బ్యూటీ ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో పాటు చర్మానికి నష్టం కలిగించే ప్రమాదం కూడా ఉంది. అయితే మన ఇంట్లోనే లభించే సహజ పదార్థాలతో చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. అందులో బీట్‌రూట్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే బీట్‌రూట్, చర్మం ప్రకాశవంతంగా మారడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని హైడ్రేట్ చేసి, మృదువుగా, నిగారింపుగా ఉంచుతాయి. ఇప్పుడు ఇంట్లోనే తక్కువ సమయంతో తయారు చేసుకునే బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌లను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.. “అమృతాన్ని తలపించే దూద్ దులారి..ఈజీగా ఇలా చేసుకోండి” 1. బీట్‌రూట్-రోజ్‌వాటర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ ముక్కలను మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయండి. వడకట్టి తీసిన రసంలో రెండు టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్, ఒక టీ స్పూన్ నిమ్మరసం కలపండి. “%బాఅఅసశీశీ%: హిందూమతంలో సింధూరం ప్రాముఖ్యత ఏంటీ? సింధూరం వెనుక దాగి ఉన్న రహస్యాలు ఇవే” కాటన్ బాల్ ఉపయోగించి ముఖానికి అప్లై చేసి, 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. ప్రయోజనాలు: చర్మంపై మురికి తొలగిపోతుంది. “నేటి అదృష్ట రాశులు ఇవే.. సింహం,ధనస్సు సహా ఈ 5 రాశుల వాళ్లు డబ్బుతో నిండిపోతారు” నిమ్మరసం వల్ల మచ్చలు తగ్గుతాయి. రోజ్ వాటర్ చర్మాన్ని కూల్ చేసి, తేమను అందిస్తుంది. 2. బీట్‌రూట్-అలోవెరా జెల్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ రసం తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్లు అలోవెరా జెల్ కలపండి. మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 10-12 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగాలి. %ఖశీషవతీవస దీఎ ుఎఎవతీఖుఝు ఞఖఅఅ%:హైదరాబాద్ లో ఉదయం దంచికొట్టిన వానఎ%బాఅవఅఅసఖు ుఔశ్రీబస్త్రబ% ప్రయోజనాలు: అలోవెరా జెల్ చర్మానికి తేమను అందించి, చల్లదనాన్ని కలిగిస్తుంది. బీట్‌రూట్ రక్త ప్రసరణను మెరుగుపరచి, సహజమైన వెలుగును చర్మానికి అందిస్తుంది. 3. బీట్‌రూట్-బాదం పౌడర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: రెండు టేబుల్ స్పూన్లు బీట్‌రూట్ రసం, ఒక టేబుల్ స్పూన్ బాదం పౌడర్, ఒక టేబుల్ స్పూన్ పచ్చిపాలు కలిపి పేస్ట్ చేసుకోండి. ముఖానికి మసాజ్ చేస్తూ అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగండి. ప్రయోజనాలు: బాదం పౌడర్ చర్మ మలినాలను తొలగిస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. బీట్‌రూట్ చర్మానికి పోషణను అందించి, ప్రకాశాన్ని పెంచుతుంది. ఎందుకంటే బీట్‌రూట్ మరకలు తొలగించడం కష్టం కావొచ్చు. మొత్తంగా, బీట్‌రూట్ సహజమైన చర్మ సంరక్షణకు ఒక మంచి పరిష్కారం. రోజువారీ బ్యూటీ రొటీన్‌లో ఈ సహజ మాస్క్‌లను చేర్చుకుంటే, కేవలం రెండు మూడు వారాల్లోనే మీ చర్మం తళతళ మెరుస్తుంది!

## ఈ లక్షణాలుంటే కిడ్నీలలో రాళ్ళు వెనకేసినట్టే... జాగ్రత్త!



మానవ శరీరంలో మూత్రపిండాలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి వ్యర్థాలను మన శరీరం నుండి బయటకు పంపిస్తాయి. శరీరంలో వ్యర్థాలను బయటకు పంపటంలో మూత్రపిండాల పాత్ర కీలకమైనది. అటువంటి మూత్రపిండాలను ఆరోగ్యంగా చూసుకోవలసిన అవసరం ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో చాలామంది మూత్రపిండాలలో రాళ్ల వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీలలో రాళ్ళు ఉంటె కనిపించే లక్షణాలు మూత్రపిండాలలో రాళ్లు వస్తే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఎవరికైతే ఈ లక్షణాలు కనిపిస్తాయో వారు మూత్రపిండాల విషయంలో అస్సలు అశ్రద్ధ చేయకూడదు. మూత్రపిండాలలో రాళ్ల ఉంటే నడుము నొప్పి వస్తుంది. పక్కటెముకల కింద నొప్పి లేదా పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి తరచుగా ఒక వైపున మాత్రమే వస్తుంది. ఇలా ఉంటె డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సింది పొత్తికడుపు నొప్పి పొత్తికడుపు నుంచి మన తొడల్లోకి, కాళ్ళలోకి కూడా వస్తుంది. ఈ విధంగా నొప్పి వస్తే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కిడ్నీలో రాళ్ల ఉంటే తరచుగా మూత్రం వస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జనకు వెళుతున్నట్లయితే కిడ్నీల విషయంలో వైద్యుడి వద్దకు వెళ్ళవలసిందే. ఈ ఇబ్బందులు ఉంటే కిడ్నీలలో రాళ్ళు ఉన్నట్టే కిడ్నీలలో రాళ్ల ఉంటే మూత్ర విసర్జన సమయంలో కూడా నొప్పిగా ఉంటుంది. ఒక్కోసారి మంట అనుభూతి కూడా కలుగుతుంది. సరిగ్గా మూత్ర విసర్జన కాదు. తక్కువ మూత్రవిసర్జన చేసే పరిస్థితి ఉంటుంది. నిర్లక్ష్యం చేయొద్దు. కిడ్నీలో రాళ్ల మూత్రనాళాల ద్వారా బయటకు వెళు తున్నప్పుడు మూత్రంలో రక్తం కనిపించే అవకాశం ఉంటుంది. కిడ్నీలో రాళ్లతో కలిగే నొప్పి కారణంగా అసౌకర్యం కలుగుతుంది. కడుపులో వికారంగా, వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రం ఇక కిడ్నీలో రాళ్ల పట్టించుకోకపోతే అవి ఇన్ఫెక్షన్ కు దారి తీసే అవకాశం ఉంది. చలి జ్వరం వచ్చే పరిస్థితులు కూడా లేకపోలేదు ఇక కిడ్నీలో రాళ్లతో సంబంధం ఉన్న ఇన్ఫెక్షన్ తో మూత్రం చెడు వాసన వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రంగా మారే ప్రమాదం ఉంటుంది.

## కార్బైడ్ తో పండిన మామిడిపండును గుర్తించటం ఎలా?

వేసవికాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరి మామిడి పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. కార్బైట్ తో పండించిన మామిడి పండ్లు ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో పండించిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన ప్రభావాన్ని చూపిస్తాయి. కార్బైడ్‌తో పండిన మామిడి పండ్లు డేంజర్ క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది. కనుక కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు. కార్బైడ్ మామిడికి, సహజంగా పండిన మామిడికి తేడా ఇదే




కార్బైడ్ తో పండించిన మామిడిపండ్లు, పండు మొత్తం ఒకే రంగులో, అక్కడక్కడ ఆకుపచ్చని, నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా, పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడిపండు అంత సాఫ్ట్ గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు.

కార్బైడ్ తో పండిన పండును ఇలా గుర్తించొచ్చు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజసిద్ధంగా పండిన పండ్లు అయితే నీళ్లలో మునుగుతాయి. సహజమైన మామిడి పండు కుండే మృదుత్వం, కార్బైడ్ తో పండించిన పండుకు అస్సలు ఉండదు. కార్బైడ్ తో పండించిన మామిడిపండు లోపల పండదు. లోపల తెల్లగానే కనిపిస్తూ పులుపుదనం వస్తుంది. కానీ నాచురల్‌గా పండిన మామిడిపండు లోపల ఎర్రగా కనిపిస్తుంది. సహజంగా పండిన పండు ఇలా ఉంటుంది నేచురల్ పండు తినడానికి కూడా తియ్యగా ఉంటుంది. సహజంగా పండిన మామిడి పండులో రసం ఎక్కువగా వస్తుంది. తినడానికి చాలా స్వీట్ గా ఉంటుంది. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు పెద్దగా రసం రాదు. అలాగే అంత స్వీట్ గా కూడా ఉండదు. పండు రంగును, పండు స్వభావాన్ని చూసే కార్బైడ్ తో పండిందా? లేక న్యాచురల్ గా పండిందా అనేది తెలుసుకోవచ్చు. కనుక మామిడి పండ్లు తినేవారు ఈ విషయాలను గుర్తు పెట్టుకొని నాచురల్ పండ్లని ఎంపిక చేసుకొని తినండి.

# మార్కెట్

## మరిన్ని వడ్డీరేట్ల కోతలు.. ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం



### ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ

### వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ అనుకున్నట్టుగానే.. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి.

## డౌన్ ట్రెండ్‌లో బంగారం..
## క్రమేణా తగ్గుముఖం పడుతున్న గోల్డ్ ధరలు



### రెండు రోజుల్లో రూ.2,450 పతనం

### హైదరాబాద్‌లో స్వచ్ఛమైన పుత్తడి తులం రూ.93,930

రూ.86,100 పలుకుతున్న 22 క్యారెట్ పసిడి విలువ

గోల్డ్ మార్కెట్ రివర్స్ గేర్ తీసుకున్నది.

మొన్నటిదాకా ఫుల్ స్వింగ్‌లో ఉన్న బంగారం ధరలు ఇప్పుడు డౌన్ ట్రెండ్‌లోకి జారుకున్నాయి. రెండు రోజుల్లో తులం విలువ రూ.2,450 పతనమైంది మరి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ రేటు 10 గ్రాములు రూ.93,930 పలుకుతున్నది.

న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్‌లో బంగారానికి గిరాకీ సన్నగిల్లిందా? అంటే.. అవునన్నట్టుగానే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతకొద్దిరోజులుగా పసిడి ధరలు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతుండటమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజుల్లోనే పుత్తడి రేటు దాదాపు రెండున్నర వేల రూపాయలు పడిపోయింది. గురువారం 24 క్యారెట్ తులం విలువ రూ.1,800 దిగజారి రూ.95,050కి పరిమితమైంది. బుధవారం కూడా రూ.650 క్షీణించగా, సోమవారమైతే ఏకంగా రూ.3,400 పతనం కావడం గమనార్హం.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు దిగొస్తున్నాయి. గురువారం 24 క్యారెట్ తులం రేటు రూ.2,130 తగ్గి రూ.93,930గా నమోదైంది. 22 క్యారెట్ 10 గ్రాముల విలువ రూ.1,950 పడిపోయి రూ.86,100గా ఉన్నది. అయితే ధరల్లో స్థిరత్వం లోపించడం.. కొనుగోలుదారులను వేచిచూసే ధోరణిలోకి నెడుతున్నదని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. మార్కెట్‌లో ఈ ఒడిదొడుకులు తగ్గితే వ్యాపారం తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత నెల ఏప్రిల్ 22న దేశీయంగా పసిడి ధర ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం 24 క్యారెట్ రూ.1,01,600 పలికిన సంగతి విదితమే.

వెండి ధరలు కూడా..

బంగారంతోపాటు వెండి ధరలూ దిగొస్తున్నాయి. వరుసగా నాల్గోరోజూ రేట్లు పడిపోగా.. గురువారం మరో రూ.1,000 తగ్గి కిలో వెండి విలువ రూ.97,000కు పరిమితమైంది. బుధవారం రూ.1,450 పతనమవగా, మొత్తంగా ఈ నాలుగు రోజుల్లో రూ.2,900 క్షీణించినట్టైంది. కాగా, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పడిపోతున్నాయని, ఆ ప్రభావం దేశీయ మార్కెట్‌పైనా సహజంగానే ఉంటున్నదని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 16.81 డాలర్లు దిగి 3,160.71 డాలర్లకు చేరింది. మొత్తానికి ఆయా దేశాల మధ్య భౌగోళిక, రాజకీయ, వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు తగ్గడంతో ఇన్వెస్టర్లు.. తమ పెట్టుబడులను బంగారం నుంచి వెనక్కి తీసుకుంటున్నారని మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. ఇది ధరల క్షీణతకు దారితీస్తున్నట్టు అభివర్ణిస్తున్నారు.

## 5 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు

న్యూఢిల్లీ : గత నెలలో దేశ ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం 5 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం ఏప్రిల్‌లో ఎగుమతులు 9.03 శాతం పెరిగి 38.49 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 19.12 శాతం ఎగిసి 64.91 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 5 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 26.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ముడి చమురు దిగుమతులు 25.6 శాతం ఎగబాకి 20.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. బంగారం దిగుమతులు 3.09 బిలియన్ డాలర్లకు పెరిగాయి.



# పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన సౌకర్యాలు

**పారిశుద్ధ్యంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి**

**జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన**

**క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం**



విజయవాడ,అక్టోబర్27 : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా క్షేత్రస్థాయిలో చేసిన ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశర చేశారు. విజయవాడ అర్బన్ పరిధిలో సున్నపుబట్టీల సెంటర్, గ్రంథాలయ రోడ్డు ప్రాంతంలో ఈ నెల 24న కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదమున్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. పరిస్థితిని అంచనా వేసి నివాసితులను పునరావాస శిబిరాలకు తరలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనౌన్స్‌మెంట్ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మునిసిపల్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ పెట్టాలన్నారు. మొగల్రాజపురం బీఎస్‌ఆర్‌కే మునిసిపల్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి.. అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరంతో పాటు బెడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, బెడ్డింగ్ మెటీరియల్, పారిశుద్ధ్యం.. ఇలా ప్రతిఒక్కటీ అత్యంత నాణ్యంగా ఉండాలని స్పష్టం చేశారు. పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులోని విపత్తు ప్రతిస్పందన పాయింట్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. నగర పర్యటన అనంతరం వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక బృందాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాల్లో నీరు నిలిచిపోకుండా చూడాలని.. వర్షపు నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా డ్రెయిన్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గుర్రపుడెక్క వంటివి ఉంటే వెంటనే తొలగించేలా చూడాలన్నారు. గ్రామ ప్రజల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలల్లో షిఫ్ట్‌ల వారీగా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# కర్నూలు బస్సు దగ్ధం ఘటన

**అవశేషాల అప్పగింత పూర్తి**

**తమిళనాడుకు చెందిన ప్రశాంత్ అస్తికల అప్పగింత**

**కర్నూలులోనే దహన క్రియలు పూర్తి చేసిన బంధువులు**

కర్నూలు : కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో మృతదేహాల అప్పగింత పూర్తి అయ్యింది. సోమవారం ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ (29) మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. కర్నూలు ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీసుల సమక్షంలో కర్నూలు స్మశాన వాటికలో ప్రశాంత్ మృతదేహానికి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈనెల 24న జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో 19 మంది సజీవదహనం అయిన విషయం తెలిసిందే. మృతదేహాలను డీఎన్‌ఏ నివేదిక ఆధారంగా కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. ఆదివారం వరకు 18 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. శుక్రవారం ప్రమాదం జరుగగా అదే రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు డాక్టర్లు 16 బృందాలుగా ఏర్పడి డెడ్‌బాడీస్‌కు డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించారు. బంధువుల డీఏఎన్ తీసుకుని అదే రోజు పరీక్ష నిమిత్తం మంగళగిరి ల్యాబ్‌కు పంపించారు. ఆదివారం ఉదయం డీఎన్‌ఏ రిపోర్టులు రావడంతో మృతదేహాలను బంధువులకు అప్పగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డీఎన్‌ఏ రిపోర్టుల మ్యాచింగ్ ప్రకారం మృతదేహాలను వారివారి కుటుంబసభ్యులకు హ్యాండోవర్ చేశారు. మృతదేహాలతో పాటు డీఎన్‌ఏ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టులను కూడా ఇచ్చారు. నిన్ననే 18 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించేశారు. ఇక బీహార్‌కు చెందిన మృతుడి అంత్యక్రియలను కుటుంబసభ్యుల అభ్యర్థనతో కర్నూలులోనే పూర్తి చేశారు. అలాగే ఈరోజు 19వ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. దీంతో తమిళనాడుకు చెందిన ప్రశాంత అంత్యక్రియలు కూడా కుటుంబసభ్యుల వినతితో కర్నూలులోనే పూర్తి అయ్యాయి.

# పరకామణి చోరీకేసులో కీలక పరిణామం

**సిఐడి దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు**

**టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై కూడా దర్యాప్తు**

**ప్రధాన నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఎసిబి దర్యాప్తు**

అమరావతి,అక్టోబర్27 : తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పరకామణి కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేయాలని డైరెక్టర్ జనరల్ ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రవికుమార్, కుటుంబ సభ్యుల స్థిర,చర ఆస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. వారికి సంబంధించిన ఆస్తులను రిజిస్ట్రేషన్ ద్వారా వేరే వారికి ఏమైనా బదలాయించారా? అనే విషయం పై కూడా దర్యాప్తు చేపట్టి.. నివేదికను తదుపరి విచారణలోగా కోర్టు ముందు ఉంచాలని ఏసీబీ, సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది. తితిదే పరకామణి వ్యవహారంపై సీఐడీ దర్యాప్తునకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. చోరీపై నమోదైన కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఉన్నత న్యాయస్థానం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. కేసు రాజీ వ్యవహారంలో తితిదే బోర్డు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలు పరిశీలించాలంది. ఆస్తులు బదలాయించారా? అనే అంశంపైనా దర్యాప్తు చేయాలని పేర్కొంది. నివేదికను తదుపరి విచారణలోగా అందించాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది.వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోక్ అదాలత్‌లో రాజీ చేయించారు. ఈ ఘటనపై పిటిషన్ దాఖలు కావడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది.

# తుపాను ముప్పు ప్రాంతాల్లో పరిశీలన

**జాయింట్ కలెక్టర్, ఆర్‌డీవోల విస్తృత పర్యటనలు**

విజయవాడ,అక్టోబర్27 : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్, ఆర్డీవోలు సోమవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ కొండపల్లిలో పర్యటించి.. ముంపు పొంచిఉన్న ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో, ట్రక్ టెర్మినల్ వద్ద ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. తిరువూరు ఆర్డీవో కే మాధురితో కలసి తిరువూరులోని భగత్ సింగ్ కాలనీ, గంపలగూడెం పునరావాస కేంద్రం, కట్టలేరు వాగు బ్రిడ్జిని పరిశీలించారు. నందిగామ ఆర్డీవో కే.బాలకృష్ణ జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలోని విలియమ్స్ పేటను, ఊర చెరువును పరిశీలించగా, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య 46వ వార్డులోని దుర్బల భవనాలను, సితార సెంటర్ వద్ద కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తుపానును ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లను అధికారలు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

# నేడు రైతు నేస్తం కార్యక్రమం

హైదరాబాద్,అక్టోబర్27 ): వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. ఈ మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ ) మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ఇతర వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరని సూచించారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

**పలుచోట్ల కురుస్తున్న వర్షాలు**

**ఆయా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు**

అమరావతి,అక్టోబర్27 : మొంథా తుఫాన్ దూసుకొస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లోని పాఠశాలలకు, కాలేజీలకు అధికారులు సెలవులు ప్రకటించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విశాఖ జిల్లాలో సోమవారం,మంగళవారం రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనకాపల్లి జిల్లాలో కూడా కలెక్టర్ విజయ కృష్ణన్ మూడు రోజులు సెలవులు ప్రకటించారు. మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అన్ని విద్యాసంస్థలను మూసివేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు. మరోవైపు.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు, కాలువలు పొంగిపొర్లు తున్నాయి. సోమశిల డ్యాంలో 70÷ఓఅలు, కండలేరు జలాశయంలో 60÷ఓఅలకు నీరు చేరుకుంది. వెయ్యి హెక్టార్లలో పంటలు నీటి మునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో చేపల వేట, చేనేత పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా సిద్ధంగా ఉండాలని అధికారులకి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు

# విశాఖలో జోరుగా తుఫాన్ వర్షం

**తాండవ జలాశయంలో పెరిగిన నీటిమట్టం**

విశాఖపట్నం,అక్టోబర్27 : మొంథా తుపాను ప్రభావంతో విశాఖ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు చోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. కైలాసపురంలో గాలుల ప్రభావానికి చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల రోడ్డుపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని జీవీఎంసీ అధికారులు ప్రజలను సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి తుపాను పరిస్థితిని ప్రత్యేకాధికారి అజయ్‌జైన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను స్థానిక అధికారుల ద్వారా అప్రమత్తం చేయాలని సూచించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని పలు జలాశయాల వద్ద అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల వద్ద ఏఈలతో కూడిన బృందం 24 గంటలూ విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తాండవ జలాశయంలో నీటిమట్టం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని రేవు పోలవరం, బంగారంపేట, బోయపాడు, రాజయ్యపేట, పెంటకోట, పాల్మన్‌పేట తదితర చోట్ల మత్స్యకారులను వేటకు వెళ్లకుండా మెరైన్ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలకు పర్యాటకులు రావద్దన్నారు. తీర ప్రాంతంలో సోమవారం ఉదయం నుంచి జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. తుపాను కారణంగా పెంటకోట, పాల్మన్‌పేట తీరాల్లో అలలు ఎగసిపడుతున్నాయి. పాయకరావుపేట పరిధిలో ఉన్న తాండవ రిజర్వాయర్ నుంచి 310 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తాండవ పరివాహక ప్రాంతాలైన కోటనందూరు, నాతవరం, పాయకరావుపేట పట్టణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదలశాఖ అధికారులు సూచించారు.

# సమన్వయంతో మొంథా తుఫాన్ తాకిడిని ఎదుర్కోవాలి

**ప్రతి సచివాలయానికి ఒక పోలీస్ ను కేటాయించాలి**

**ప్రజలు ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు**

**జేసీబీలు, డ్రోన్లను అందుబాటులో ఉంచుకోవాలి**

**అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**

విజయవాడ,అక్టోబర్27 : జిల్లాలోని అన్ని శాఖల సిబ్బంది పూర్తి సమన్వయంతో, ఏకతాటిపై ఉండడం ద్వారా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులతో కలెక్టర్, పోలీస్ కమిషనర్ దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలు ఉండాలన్న ముఖ్యమంత్రి సూచన మేరకు ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వారంతా క్షేత్రస్థాయిలో పర్యటించి, తుపాను ముప్పు ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడని వారిని తుపాను ప్రమాద తీవ్రత తెలిపి ఒప్పించాలని సూచించారు. మైకులలో అనౌన్స్ మెంట్ ద్వారా ప్రజలకు తుపాను ప్రమాద తీవ్రతను తెలియజేయాలన్నారు. తహసిల్దారులు, పోలీస్ సిబ్బంది కలసి తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించాలన్నారు. గర్భిణులు, అనారోగ్యంగా ఉన్న వారిని వెంటనే తరలించాలని చెప్పారు. పాత వీడియోలతో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై దృష్టిపెట్టాలని.. తప్పుడు ప్రచారంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యే ప్రమాదం ఉందని, ఈ అంశంపై దృష్టి సారించాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాల్లో 365 ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న 7 ఇండ్లను గుర్తించినట్లు చెప్పారు. ఆ ఇళ్లలోని ప్రజలను ఒప్పించి పునరావాస కేంద్రానికి తరలించాలన్నారు. వాగులు, వంకలు పొంగినప్పుడు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోప్ లు కట్టాలని చెప్పారు. డ్రోన్లను వినియోగించాలని, అవసరమైన ట్రాక్టర్లు, జెసిబిలను ముందే సమకూర్చుకోవాలని సూచించారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొండ ప్రాంతాలు, బుడమేరు పై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. సమిష్టి కృషితో తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని చెప్పారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ (జేసీ) ఎస్.ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కే ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, డిసిపిలు సరిత, తిరుమలేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వరరాజు, ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి, ఏసీపీ పావన్ కుమార్, డి ఆర్ డి ఏ పీడీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు



# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

**ఈదురుగాలులతో వర్షాలు ప్రారంభం**

**అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**

అమరావతి,అక్టోబర్27 : మొంథా తుఫాను రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే తుఫాన్ ప్రభావం ప్రారంభమైంది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం పడనుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలో మీటర్ల వేగంతో మొంథా తుఫాన్ కదిలింది. ప్రస్తుతానికి చెన్నైకి 520 కి.మీ, కాకినాడకు 570 కి.మీ, విశాఖపట్నానికి 600 కి.మీ దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. అయితే వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండవద్దని.. అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. తుఫాను ప్రభావం నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. కాకినాడ జిల్లాలో 6 మండలాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని.. కాకినాడ జిల్లాలో ఎక్కువ రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్ ముందే మ్యాప్ చేసుకోవాలని.. జిల్లా, మండల కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరవేయాలని సూచించారు. చెట్లు, స్తంభాలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ముందుగానే ట్రాన్స్ ఫార్మర్లు, పోల్స్ సిద్ధంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. జేసీబీలు, జనరేటర్స్ సిద్ధం చేయాలని.. భారీ హోర్డింగ్స్‌ను తొలగించాలని ఆదేశించారు. డెలివరీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలను అలర్ట్ చేయాలన్నారు. మెడికల్ ఎమ్జ౦గ్÷న్సీ కోసం అంబులెన్సులు ఏర్పాటు చేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు హోంమంత్రి అనిత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## తుఫాన్ ప్రభావంపై ప్రత్యేకాధికారి ఆమ్రపాలి సమీక్ష

**మంగినపూడి బీచ్ సందర్శన...ప్రజల తరలింపు**

విజయవాడ,అక్టోబర్27 : మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటారు. ఇక మొంథా తుఫాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను ఆమ్రపాలి పరుగులు పెట్టించారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇక మంగినపూడి బీచ్ లోకి ఎవ్వరినీ వెళ్లనీయవద్దని ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను ఆమ్రపాలి సందర్శించారు. బీచ్ వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సముద్రంలో అలల ఉధృతి అధికంగా ఉండటంతో బీచ్‌లోకి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. పోలీస్, మెరైన్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి ఆదేశించారు. కాగా.. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం.. ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. వర్షాలు తగ్గే వరకు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్స్‌ను సర్కార్ ఆదేశించింది.

## కర్నూలు బస్సు అగ్నిప్రమాదంపై తక్షణ విచారణ

**మానవ హక్కుల కమిషన్‌లో కేతిరెడ్డి ఫిర్యాదు**


చెన్నై,అక్టోబర్27 : కర్నూలు జిల్లా, చిన్నటెకూరు గ్రామం సమీపంలోని జరిగిన భయంకరమైన బస్సు అగ్నిప్రమాదంలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, తమిళనాడు తెలుగు యువశక్తి అత్యవసరమైన, ఉన్నత-స్థాయి స్వతంత్ర విచారణ మరియు వ్యవస్థాగత సంస్కరణల కోసం డిమాండ్ చేసింది. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి, మరియు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ కి ఒక వివరణాత్మక విజ్ఞప్తిని సమర్పించారు. దీనితో పాటు,జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేశారు. ప్రైవేట్ స్లీపర్ బస్సు, మోటార్‌సైకిల్‌ను ఢీకొని, దానిని కొంత దూరం లాక్కెళ్లడం వల్ల నిప్పు రాజుకుంది. ఈ మంటలు బస్సును చుట్టుముట్టి, 20 మందికి పైగా ప్రయాణికులను బంధించి, చంపేశాయి. అగ్నిప్రమాదం అధికారిక అనుమతి లేని సరుకు, లిథియం-అయాన్ బ్యాటరీలతో సహా 234 అక్రమ స్మార్ట్‌ఫోన్‌లు వంటి వాటితో తీవ్రమైంది. వాహన భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు,బస్సు ఆపరేటర్‌పై గతంలో ఉన్న 16 పెండింగ్ ఉల్లంఘనలు వివరించారు. అధిక సరుకు రవాణా నిషేధాన్ని మరియు వాహన ట్రాకింగ్‌ను అమలు చేయడంలో వైఫల్యం చెందారు. దేశవ్యాప్తంగా తప్పనిసరి బస్సు ఆడిట్‌లు, సరుకు స్క్రీనింగ్ మరియు నిబంధనలను ఉల్లంఘించిన డ్రైవర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలని కోరారు. 'ఈ విషాదం కేవలం ప్రమాదం కాదు; ఇది దశాబ్దాల నిర్లక్ష్యం మరియు అమలు చేయని భద్రతా నిబంధనల అతిక్రమణ అన్నారు. దీపావళి వేడుకల నుండి తిరిగి వస్తున్న 20 మందికి పైగా అమాయక ప్రాణాలు, జామ్ అయిన నిష్క్రమణ ద్వారాలు మరియు అక్రమంగా రవాణా చేయబడిన వస్తువుల కారణంగా పెరిగిన ఇంధనంతో కూడిన అగ్నిప్రమాదంలో చిక్కుకొని సజీవ దహనమయ్యారు. బాధ్యులైన అధికారులను ప్రాసిక్యూట్ చేసి, శాశ్వత, కట్టుబడి ఉండే భద్రతా సంస్కరణలను ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించము. ఏ కుటుంబం కూడా మళ్లీ ఇలాంటి నష్టాన్ని భరించకుండా చూడటమే మా లక్ష్యం.' అని కేతిరెడ్డి ఆ ప్రకటన లో తెలిపారు




# బాహుబలిలో కొత్త సన్నివేశాలు యాడ్

## సినిమాటో గ్రాఫర్ సెంథిల్ కుమార్

భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన 'బాహుబలి' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకే మూవీగా 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమా షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. బాహుబలి' రెండు భాగాల్లోని కొన్ని సన్నివేశాలను కట్ చేసి 'బాహబలి: ది ఎపిక్'ను తీసుకొస్తున్నాం. ఎమోషన్ మిస్ కాకుండా ఉండేందుకు ఒక కొత్త సన్నివేశం యాడ్ చేశాం. కొత్తగా చిత్రీకరించిన సీన్ కాదు. అప్పుడు ఎడిటింగ్‌లో తీసేసిన సీన్ ఇప్పుడు ఉపయోగపడుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టు కలర్ గ్రేడింగ్ మార్చాం అని అన్నారు. రాజమౌళి 'ఈగ' సినిమా తర్వాత బాహుబలి ఆలోచన చెప్పారు. ఇది విజువల్ వండర్ అని అప్పుడే నాకు అర్థమైంది. ఎలాంటి విజువల్స్ ఉంటే బాగుంటుందన్న కోణంలో కొంత రీసెర్చ్ చేశా. నిర్మాత శోభు యార్లగడ్డ, రాజమౌళిని ఒప్పించి మరీ ఈ సినిమాని డిజిటల్ కెమెరాలో షూట్ చేశా. ఈ సినిమా విషయంలో నేను తీసుకున్న కీలక నిర్ణయమదే. చాలా పెద్ద ప్రాజెక్టు కావడం, ఆ టెక్నాలజీ కొత్త కావడంతో వర్కౌట్ అవుతుందో లేదోనని వాళ్లు కాస్త టెన్షన్ పడ్డారు. రాజద్రోహి పారిపోతుంటే.. ప్రభాస్, రానా పట్టుకునే సీన్‌ను తొలుత ఓ ప్రాంతంలో షూట్ చేశాం. తర్వాత షాట్ తీస్తుండగా.. చుట్టూ వేలమంది ప్రజలు కనిపించారు. కెమెరాను ఎక్కడ పెట్టినా అందులో వాళ్లే కనిపించేవారు. అంతమంది జనంలో మేం షూటింగ్ చేయలేక ఆ షెడ్యూల్ ఆపేశాం. మరుసటి రోజూ అదే పరిస్థితి. అందుకే ఈ సినిమాని బయట షూట్ చేయకుండా రామోజీ ఫిల్మ్ సిటీలో చేశాబని తెలిపారు.



# మన శంకర్ వరప్రసాద్ గారు

## హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.

## గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్లు చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు.



# ఒడిషాలో నటి ప్రియాంక

## రాజహౌళి సినిమాపై సర్వత్రా చర్చలు

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.





# సమంతతో మరోమారు నందిని మూవీ

స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రొడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ÷నిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com